


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 1 మార్చి 2026 పేజీలు 12


# ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం


● కింగ్ కోఠి జిల్లా ఆసుపత్రిలో హెచ్‌పివి వాక్సినేషన్ డ్రైవ్ ప్రారంభించిన ఆరోగ్య మంత్రి ● వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు సర్టిఫికెట్లు అందజేత ● నేటి నుంచి మూడు నెలల వరకు కొనసాగనున్న వ్యాక్సినేషన్ డ్రైవ్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్ పి వి వాక్సినేషన్ డ్రైవ్ ను రాష్ట్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ దామోదర్ రాజనర్సింహ కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు , రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఆరోగ్య ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణ జడ్ చొంగ్తు, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణతో కలిసి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి గర్భాశయ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఆడబిడ్డల భవిష్యత్తును తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో

# యాదవులు రాజకీయ అభివృద్ధి సాధించాలి

## మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28 : యాదవ జాతి ఐక్యంగా ఉన్నప్పుడే రాజకీయంగా అభివృద్ధి సాధించగలమని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం నాంపల్లిలోని తెలుగు అకాడమీలో నిర్వహించిన దక్షిణ భారత యాదవ ప్లీనరీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో , దేశంలో యాదవులు పెద్ద సంఖ్యలో ఉన్నారని తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాలలో పోటీ చేసి అత్యధిక స్థానాలలో యాదవులే సర్పంచ్ లుగా గెలిచారని చెప్పారు. పార్టీలు ఏవైనా మనమంతా యాదవజాతి అనే విషయాన్ని మరువొద్దన్నారు. నీతి నిజాయితీకి మారుపేరు యాదవులని, యాదవులు శ్రీకృష్ణుడు వారసులమన్నారు. గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ఎంతో చైతన్యం వచ్చిందని తెలిపారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని మొదటగా తెరిచేది యాదవు డేనని చెప్పారు. వారినే గొల్ల మిరాసి అంటారని, ఈ వ్యవస్థను తొలగించాలని చూస్తే తాను తీవ్రంగా వ్యతిరేకించానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాదవ కులానికి మహా భారతం అంత చరిత్ర ఉందన్నారు. దీపావళి పండుగ తర్వాత యాదవులు నిర్వహించే సదర్ కేవలం హైదరాబాద్ లోని నారాయగూడ, ముషీరాబాద్ తదితర ప్రాంతాల్లో మాత్రమే నిర్వహించే వారని, తాను తెలంగాణ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వ హించేలా ప్రోత్సహించామని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన అన్ని మిగతా 2లో

# మురుగునీటి నిర్వహణలో సరికొత్త రోబోటిక్ టెక్నాలజీ

● ప్రయోగాత్మకంగా పాతబస్తీలో డీ-సిల్టింగ్ పనులల్లో వినియోగం ● హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి పరిశీలించిన ఎండీ అశోక్ రెడ్డి




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): రోబోటిక్ టెక్నాలజీతో డీ-సిల్టింగ్ పనులను నిర్వహించడానికి ప్రయోగాత్మకంగా కొత్త టెక్నాలజీని జలమండలి అశోక్ రెడ్డి. హైడ్రా కమిషనర్ రంగనాథ్, జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. శనివారం ఓ అండ్ ఎం డివిజన్-3 పరిధిలో విజయనగర్ కాలనీ సెక్షన్ పరిధిలో మల్లేపల్లి ఎక్స్ రోడ్ నుండి వీఎన్‌సీ ఎక్స్ రోడ్ వరకు ఉన్న సీవర్ లైన్‌లో ఏర్పడిన చోకేజ్ సమస్యను పరిష్కరించేందుకు జలమండలి అధికారులు డీ- సిల్టింగ్ పనులు చేపట్టారు. ఈ ప్రాంతంలో మురుగునీటి ప్రవాహం అంతరాయం కలగకుండా ఉండేందుకు రోబోటిక్ యంత్రాన్ని వినియోగించి సీవరేజ్ చోకేజ్ తొలగింపు పనులు వేగవంతంగా నిర్వహించడానికి అవకాశాలు ఏజెన్సీ నిర్వాహకులు అశోక్ రెడ్డి, రంగనాథ్ లకు వివరించారు. **టెక్నాలజీ ముఖ్య అంశాలు:** 1. నిలువు మాన్‌హోల్స్‌తో పాటు అడ్డంగా ఉన్న మిగతా 2లో

# క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించాలి

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ




మియాపూర్,మేజర్ న్యూస్ : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరినగర్ కాలనీ, దివ్య శ్రీ శక్తి అపార్టుమెంట్స్‌లో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ చీఖీవసఎశీ తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన , మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాపాయం తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పేద ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఆర్థోపెడిక్, నేత్ర, జుచీ, చర్మ తదితర విభాగాలకు చెందిన వైద్యులు పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. 18 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ దంత, కంటి పరీక్షలు, ఎక్స్‌రే వంటి సేవలతో పాటు ఉచిత మందులు అర్హులైన వారికి కళ్లజోడు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఖీవసఎశీ తెలంగాణ ప్రెసిడెంట్ మేకా విజయ్ సాయి, ట్రెజరర్ వెంకటేశ్వర రావు, ఖఎ ప్రసాద్ రావు, అపార్ట్మెంట్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు రాజకీయ అభివృద్ధి సాధించాలి

**మొదటి పేజీ తరువాయి :**వర్గాలను కలుపుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బిసి లు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. యాదవుల కోసం కేసీఆర్ ప్రభుత్వం కోకాపేట లో 5 ఎకరాల భూమి కేటాయించిందని, ఎకరం 150 కోట్ల రూపాయలు ఆ భూమి విలువ ఉందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి నగరానికి వచ్చే యాదవ విద్యార్థుల కోసం అద్భుతమైన భవనాన్ని నిర్మించామని, ప్రారంభానికి సిద్ధంగా ఉందని వివరించారు. యాదవులను ఏకం చేసేందుకు పోరాడుతున్న జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, ఖైరతాబాద్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బళ్ళారి నగర మేయర్ గాదెప్ప యాదవ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,




తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు చెందిన యాదవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



**మొదటి పేజీ తరువాయి :** సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే మూడు నెలల్లో వ్యాక్సిన్ అందజేస్తామని చెప్పారు. ప్రపంచంలో ముందస్తుగా నివారించగలిగే ఏకైక క్యాన్సర్ ఇదే అన్నారు. ఈ క్యాన్సర్ 99.7% మంది పేషంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్ల వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఏటా సగటున 3200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారని చెప్పారు. క్యాన్సర్ చికిత్స రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నూరి దత్తాత్రేయుడు ని సలహాదారుడుగా నియమించుకొని, ఆయన సూచనలతో క్యాన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నామని సూచించారు. త్వరలోనే క్యాన్సర్ ను నోటిఫైబుల్ డిసీజ్ గా ప్రకటించి వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఆరోగ్య మహిళా క్లినిక్ ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహించడం, వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ ను అందుబాటులోకి తీసుకొస్తున్నామని అన్నారు. ప్రతి జిల్లాలో డేకేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశామని చెప్పారు. క్యాన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాదుకి పరిమితం కాకుండా ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించినట్లు తెలిపారు. ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నట్లుగా తెలిపారు. దురదృష్టవశాత్తు రాష్ట్రంలో ఏటా 55 వేల నుండి 60 వేల క్యాన్సర్ కేసులు నమోదవుతున్నట్లు, రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10 శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నట్లుగా పేర్కొన్నారు. తొలి నెల రోజులు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్, ఏరియా ఆసుపత్రులు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లలో అందుబాటులో ఉంటుందన్నారు ఆ తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి వ్యాక్సిన్ వస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమ ప్రారంభంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రికి మొదటగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎస్ సంతోష్ బాబు, ఆర్ ఎం ఓ డాక్టర్ సాధనలు పుష్పగుజ్జాన్ని అందజేసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాక్సినేటెడ్ బాలికలు వేదిక ముందు ఉన్న ఐ యాం వ్యాక్సినేటెడ్ ... వాట్ అబౌట్ యు అనే స్టాల్ వద్ద ఫోటోలు దిగుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. బాలికలు అందరూ భయం లేకుండా వ్యాక్సిన్ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా వైద్యాదికారులు, ఆస్పత్రి వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## హైదరాబాద్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం డ్రైవర్ ఆంజనేయులు పదవీ విరమణ కార్యక్రమం

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః సమాచార పౌర సంబంధాల శాఖ ఉప కార్య నిర్వాహక సమాచార ఇంజినీర్,హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో డ్రైవర్గా పనిచేసి పదవీ విరమణ పొందిన సిహెచ్. ఆంజనేయులు అందించిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన ఇంజినీర్ సిహెచ్. అనంతం అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో ఏ.ఈ.ఐ.ఈ. వెంకట్,ఏ.పి.ఆర్.ఓ. హబీబ్లతోకల్సి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిహెచ్. అనంతం మాట్లాడుతూ 42 సంవత్సరాలు సమాచార శాఖలో విలువైన సేవలు అందించారని,వి.ఐ.పి.,వి.వి.ఐ.పి.ల పర్యటనలో ఏక్కడకూడా ఏలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలుగకుండా వాహనాన్ని గమ్యానికి చేర్చడంలో ఆయనకు సాటి లేరని ఆయన కొనియాడారు. అనంతరం కార్యాలయ అధికారులు,సిబ్బంది,కుటుంబ సభ్యులు,మిత్రులు,పదవీ విరమణ పొందిన ఆంజనేయులుకు ప్రత్యేకంగా పుష్పగుచ్ఛంఅందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకట్, ఏ.పి.ఆర్.ఓ. హబీబ్, సీనియర్




అసిస్టెంట్ శంసున్నీసా బేగం, జూనియర్ అసిస్టెంట్ రత్న, లక్ష్మి మరిమళ,కిశోర్ బాబు,కుటుంబ సభ్యులు,మిత్రులు,సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# స్నీకర్స్ జోన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని మహదేవపురంలో నూతనంగా ప్రారంభించిన "స్నీకర్స్ జోన్" ఫుట్వేర్ షాప్ను శనివారం మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి షాప్ను ప్రారంభించి, నిర్వాహకుడు నవీన్కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలు వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఈ షాప్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం షాప్ నిర్వాహకులు శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సూక్ష్మ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు దరఖాస్తుల ఆహ్వానం–జిల్లా పరిశ్రమల కేంద్రం జి.ఎం. పవన్కుమార్

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల అధికారీకరణ పథకంకింద హైదరాబాద్ జిల్లాలోని సూక్ష్మ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థలకు 35శాతం సబ్సిడి(పది లక్షలవరకు) అందించడం జరుగుతుందని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పవన్కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద మసాలాల తయారి యూనిట్లు,మిల్లేట్ ప్రాసెసింగ్ యూనిట్లు (రాగి,జొన్న,సజ్జ,కొర్రలు మొదలైనవి),బేకరి ఉత్పత్తుల తయారి యూనిట్లు, ఆయిల్ మిల్లులు,పికిల్స్ తయారి యూనిట్లు,స్నాక్స్ తయారి యూనిట్లు,పాలు, పాల ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్ల సంస్థలకు వర్తిస్తుందని,అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్ జిల్లాకు 41 యూనిట్లు కేటాయించగా, 11 దరఖాస్తులే అందాయని, ఈ అవకాశాన్ని ఆసక్తిగల అర్హులు సద్వినియోగం చేసుకుని మార్చి నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తిగల అర్హులు పి.ఎం.ఎఫ్.ఎం.డి. ఆధారిత వెబ్సైట్ద్వారా దరఖాస్తు చేసుకుని,అట్టి దరఖాస్తుల కాపీలను జిల్లా పరిశ్రమల కేంద్రం,ఆర్టీసి క్రాస్ రోడ్డు,హైదరాబాద్నందు సమర్పించాలని ఆయన కోరారు.

## మురుగునీటి నిర్వహణలో సరికొత్త రోబోటిక్ టెక్నాలజీ

**మొదటి పేజీ తరువాయి :**

పైప్లైన్లను శుభ్రం చేసే సెల్ఫ్ డిటెక్టివ్ తో రోబోటిక్ వ్యవస్థలు 2. మాన్ హోల్ లో అడ్డంకులు ఏర్పడే ముందే అంచనా వేసి నివారించే( ಘಾ×)ఏఐ ఆధారిత ప్రిడిక్షన్ ఱ ప్రివెంటివ్ అవకాశం. 3. నగరవ్యాప్తంగా పారిశుధ్య కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు, ట్రాక్ చేయడానికి మరియు ప్రణాళిక రూపొందించడానికి సహాయపడే రియల్–టైమ్ డాష్బోర్డ్స్ సాంప్రదాయ వ్యవస్థలతో అనుసంధానం చేయడం ఈ టెక్నాలజీ ప్రత్యేకతలు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ ఈడీ సామ్రాట్ అశోక్, ఆపరేషన్ డైరెక్టర్ వినోద్ భర్గవ, సీజీఎం ప్రభు, జీఎం, డీజీఎం తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్య సేవలకు ప్రాముఖ్యత –పద్మారావు గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలోని కుట్టి వెల్లోడి ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి నిర్మాణం పనులను స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో పేదలకు మంచి వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని, ఈ క్రమంలో స్థానికంగా పేరొందిన కుట్టి వెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రికి కొత్త భవన సముదాయాన్ని నిర్మించే పనులు వేగంగా చేపడుతున్నామని తెలిపారు. అదే విధంగా లాలాపేటలో రూ.13.05 కోట్లు, అడ్డగుట్ట లో రూ.13.05 కోట్ల ఖర్చుతో కొత్త ఆసుపత్రి భవనాల నిర్మాణం పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పనుల్లో నాణ్యతను పాటించాలని, సూపర్ స్పెషాలిటీ సేవలు అందించేలా ఏర్పాట్లు జరపాలని అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ సమన్వయకర్త రాజ సుందర్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న రొబోటిక్ సైన్స్ ఫెయిర్




బంజారాహిల్స్ ,మేజర్ న్యూస్ : జాతీయ సైన్స్ డే వేడుకలు జూబ్లీహిల్స్ రోడ్ నెం. 36లోని శ్రేష్ట ది స్కూల్లో శనివారం ఘనంగా జరిగాయి. సైన్స్డే సందర్భంగా రొబోటిక్ ఐవోటి నేపథ్యంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాలకు విద్యార్థులు సుమారు 300లకు పైగా నమూనాలను ప్రదర్శించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ రెబెకా తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్లో విద్యార్థులు రక్త నమూనాల పరీక్షలతో పాటు భూమి, ప్రకృతి, అడవుల నేపథ్యంగా ఏర్పాటు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ పథకాలపై పరిశీలన – సమీక్షా సమావేశం

- పేదల సంక్షేమ పథకాలు అర్హులందరికి అందాలి
- అధికారులు బాధ్యతతో పని చేయాలి
- తెలంగాణ రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతి శనివారం రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాల్లో ప్రైమరీ స్కూల్స్, వనస్థలిపురం ఏరియా ఆసుపత్రులను క్షేత్ర పర్యటన నిర్వహించారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ పథకం అమలులో ఉన్న పథకాలపై పరిశీలన చేసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆహార బద్రత చట్టం పకడ్బందీగా అమలవ్వాలని, ఆరోగ్య వంతుమైన సమాజ నిర్మానమే లక్ష్యమన్నారు. పేదల సంక్షేమ పథకాలు అర్హులందరికి చేరేలా అధికారులు బాధ్యతతో పని చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, బరువుతక్కువ పిల్లలు, గర్భిణిలు, బాలింతలకు కోడి గుడ్లు, పోషకాహారం తప్పని సరిగా ఇవ్వాలని ఆదేశించారు. స్టాక్, అమ్మకాల రిజిస్ట్రర్ కెటాయింపు ఉత్తర్వులు, ఈ పోస్ లావా దేవీలను పరిశీలించి, బియ్యం సకాలంలో అందతున్నాయా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు.

## నేడు యశోద నగర్‌లో తెలంగాణ యాదవ మేధావుల ఐక్య వేదిక ఏర్పాటు సదస్సు సన్నాహక సమావేశం

**మేధావులు, యువత , విద్యార్థులు హాజరు కావాలన్న యాదవ జెఎసిచైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్రంలో దాదాపు 70 లక్షలకు పైగా యాదవుల జనాభా ఉందని, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా, విద్యా రంగాల్లో పూర్తిగా యాదవులు వెనుకబడి ఉన్నారని యాదవ జె.ఎ.సి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. రాజ్యాధికారంలో యాదవుల భాగస్వామ్యం లేక పోవడమే యాదవుల వెనుకబాటుకు కారణమన్నారు. అందుకోసం రాజ్యాధికారంలో భాగస్వామ్యాన్ని మన జనాభా దామాషా ప్రకారం పొందాలంటే ముందు వరుసలో ఉన్న యాదవ మేధావులంతా ఏకమై రాష్ట్రంలో ఉన్న యాదవులను తెలంగాణ సమాజంలో ఉన్నతమైన స్థానంలో నిలబెట్టడం కోసం నిస్వార్ధంగా ముందుకు వచ్చి ఒక వేదికను ఏర్పాటు చేసుకొని ప్రణాళికాబద్ధంగా ప్రయాణం చేయాల్సిన చారిత్రాత్మక అవసరం తెలంగాణలో ఉందని, తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పని చేస్తున్నటువంటి యాదవ మేధావులందరూ నిస్వార్ధంగా యాదవ ఐక్య వేదిక ఏర్పాటు సదస్సు సన్నాహక సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని తద్వారా ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని యాదవ సమాజాన్ని ముందుకు నడిపించడంల కీలక భాగస్వాములు కావాలని తెలంగాణ యాదవ జె.ఎ.సి రాష్ట్ర ప్రతినిధులు తెలిపారు. మార్చి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఎల్బీనగర్‌లోని యశోదనగర్ కాలనీ ప్లాట్ నెంబర్ 104లో జరిగే సన్నాహక సమావేశానికి యాదవ మేధావులు, యువత పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## బాన్సువాడ ఘటన కేసులపై జైలులో ఉన్న కార్యకర్తలను బీజేపీ లీగల్ సెల్ పరామర్శ



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ బృందం నిజామాబాద్ జిల్లా కారాగారాన్ని సందర్శించింది. బాన్సువాడ షాపింగ్ మాల్ మత ఘర్షణ ఘటనలో అరెస్టైన కార్యకర్తలను పరామర్శించింది. రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు గోకుల రామారావు, ఆందోనీ రెడ్డి ఆధ్వర్యంలో జైలులో ఉన్న సుమారు 36 మందిని కలుసుకుని వారి పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ ఘటనలో తప్పును ఖండిస్తూ ఉద్యమించిన కార్యకర్తలు, సానుభూతిపరులపై అక్రమంగా కేసులు నమోదు చేశారని వారు ఆరోపించారు. అరెస్టైన వారిలో ఎక్కువ మంది కడు పేదలు, అమాయకులు ఉన్నారని, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా జైలు పాలయ్యారని తెలిపారు. జైలులో ములాఖత్ సందర్భంగా బాధితులకు చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించి, న్యాయపరంగా బయటకు తీసుకురావడానికి పూర్తి సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలుసుకుని ధైర్యం చెప్పి సమస్యలు తెలుసుకున్నారు. అమాయకులపై నమోదు చేసిన కేసులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని లీగల్ సెల్ బృందం డిమాండ్ చేసింది. కార్యక్రమం లో బీజేపీ లీగల్ సెల్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## బకాయి ఉన్న ఆస్తి యజమానులు ఆలస్యం చేయకుండా తమ పన్నులు చెల్లించలి

- ఉప కమిషనర్ చాముండేశ్వరి
- ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో రూ. 78.39 లక్షల ఆస్తి పన్ను వసూలు




కూకట్‌పల్లి, మేజర్ న్యూస్, బకాయి ఉన్న ఆస్తి యజమానులు ఆలస్యం చేయకుండా తమ పన్నులు చెల్లించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి సూచించారు. ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో ఆస్తి పన్ను వసూళ్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపిన వివరాల ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్న నేపథ్యంలో పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డాకెట్ నెం. 1422 పరిధిలో ఒకే రోజు ఏఎంసి, టిఐ (వడ్డీ)తో కలిపి రూ. 7,93,363 వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరి రోజు నాటికి ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో మొత్తం రూ. 78.39 లక్షల ఆస్తి పన్ను వసూలైనట్లు వెల్లడించారు. సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్య సేవలు, రహదారి మరమ్మతులు వంటి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని ఉప కమిషనర్ చాముండేశ్వరి స్పష్టం చేశారు.

## నూతన సీఎండీని కలిసిన పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ స్టేట్ సదన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ కు కొత్తగా నియమితులైన చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వీ పాటిల్ ని తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ (టీజీపీఈఏ ) శనివారం నాడు ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ ఆఫీసులో కలిసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా సీఎండీ ఉద్యోగులు అందరూ కలిసి పనిచేస్తే సంస్థ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. సంస్థను అభివృద్ధి పథంలో నడిపించడానికి మరియు వినియోగదారులకు నిరంతరం విద్యుత్, మెరుగైన సేవలు అందించడానికి ఇంజనీర్ల అసోసియేషన్ తరపున నూతన సీఎండీ కి పూర్తి సహకారం అందిస్తామని ప్రెసిడెంట్ మరియు జనరల్ సెక్రెటరీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రత్నాకర్ రావు, కార్యదర్శి సదానందం, జె ఎల్ జనప్రియ, శ్రీనివాస్ రెడ్డి, బాగయ్య, సత్యనారాయణ రాజు, జి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మాకతను వెలికి తీసి నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంచాలి : మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి




ఆల్వాల్ సూర్య (మేజర్ న్యూస్ ):ఆల్వాల్ భాష్యం పాఠశాలలో నిర్వహించిన వార్షిక సైన్స్ స్పెక్ట్రోమ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమం లో విద్యార్థులు రూపొందించిన నూతన అవ్విష్కరణ లను ఆసక్తిగా పరిశీలిస్తూ వాటిగుర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వాళ్ళా విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగడం, మరిన్ని ఆవిష్కరణ లు చెపట్టాలానే ఉత్సాహం విద్యార్థుల్లో పెరుగుతుందన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుండే వినూతనా శాస్త్రియా విధానాన్ని బోదిస్తూ వారిలో దాగి ఉన్న శృనాత్మకతకు మెరింత మెరుగు పరిచి నూతన ఆవిష్కరలు, నమ్మునాలా తయారీ పట్ల వారిలో ఉత్సుకతను పెంచాలన్నారు. విద్యార్థులు వారు చేసిన ప్రాజెక్టు వర్క్, నమ్మునాలను పరిశీలించిన ఆమె వారిని అభినందించారు.


## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ ఎక్సపో











అబ్దుల్లాపూర్ మెట్,మేజర్‌న్యూస్ శ్రీ చైతన్య స్కూల్ అబ్దుల్లాపూర్ మెట్ బ్రాంచ్‌లో శనివారంసైన్స్ ఎక్స్‌పో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనను ముఖ్య అతిథి అబ్దుల్లాపూర్ మెట్ ఎఎస్ఐ సత్యనారాయణ రెడ్డి, కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూనే టి బాలలే రేపటి శాస్త్రవేత్తలు. పుస్తక జ్ఞానంతో పాటు ప్రయో గాత్మక జ్ఞానం విద్యార్థులకు ఎంతో అవసరం. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆలోచనా శక్తిని పెంచుతాయి అని కొనియాడారు. సైన్స్ ఎక్స్‌పో ముఖ్యాం శాలు:100కు పైగా వినూత్నమైన సైన్స్ ప్రాజెక్ట్‌లను విద్యార్థులు ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణవ్యర్థాల నిర్వహణసౌరశక్తిమరియు ఆధునిక సాంకేతికత ఏఐ, రోబోటిక్స్ అంశాలపై రూపొందించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రోబోటిక్ ప్రాజెక్ట్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నవి పాఠశాల ప్రిన్సిపాల్ కూరగంటి అనిల్ కుమార్ కొనియాడారు ఈకార్యక్రమంలో డీన్ శ్రీకాంత్ ఉపాధ్యాయులు,విద్యార్థి విద్యార్థులు మరియు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు ప్రిన్సిపాల్ కూరగంటి అనిల్ కుమార్ గారు మట్లాడుతు విద్యార్థి దశ నుంచే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని వారు సూచించారు . ఏజీఎం వెంకట్ ,కోఆర్డినేటర్,రమేష్, డీన్.శ్రీకాంత్ మాట్లాడుతూ శ్రీచైతన్య స్కూల్ లో విద్యతో పాటు సాంకేతిక పరిశోధన మెలుకువలలో శ్రద్ధ తీసుకోవడం శ్రీ చైతన్య స్కూల్ ప్రత్యేకత అని తెలియ జేశారు, అలాంటి వాటిలో మన శ్రీ చైతన్య సంస్థలు ప్రతి విద్యార్థికి చక్కటి నైపుణ్యం నేర్పుతూ శ్రీ చైతన్య ముందువరుసలో ఉంటుందన్నారు. విద్యార్థులని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ మాధవరావు, సైదులు, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లపాటి శ్రీధర్,చైర్పర్సన్ శ్రీవిద్య విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్.శ్రీకాంత్, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించను

● నాడు లేని అడ్డంకి నేడు ఎందుకు ● నిజ నిర్ధారణ కోసం అందరినీ ఆహ్వానించా ● అపోహల సృష్టికర్తలే (బిజేపి) గైర్హాజర్ ● లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను అడ్డుకుంటే సహించనని లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో సుమారు ?6 కోట్ల అభివృద్ధి పనులు ప్రజా ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంజూరు చేయబడ్డాయి. ఈ పనులను 10 ఫిబ్రవరి నాడు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంఎల్సీ పట్నం మహేందర్ రెడ్డి , ఎల్బీ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధుయాష్కి గౌడ్ డివిజన్ ప్రజల సమక్షంలో ఘనంగా ప్రారంభించారు. పనులు వారం రోజుల్లోనే వేగంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభమైన నాలుగు రోజులకే కొంతమంది బీజేపీ నాయకులు పనులను అడ్డుకొని జెసిబి తాళాలు తీసుకెళ్లిన ఘటన జరిగింది. పైగా పనిగట్టుకొని వాసవి టవర్స్" కోసమే పనులు జరుగుతున్నాయంటూ అపోహలు సృష్టించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి శనివారం ప్రజలకు వాస్తవాలు వివరించారు. 27 శుక్రవారం న సోషల్ మీడియా ద్వారా ఓపెన్ ఇన్విటేషన్ ఇచ్చి, అపోహలు ఉన్న నాయకులు మరియు ప్రజలందరినీ వాసవి టవర్స్ ప్రాంతానికి 28 శనివారం ఉదయం 10గంటలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. స్టార్మ్ వాటర్ డ్రెయిన్ ఎక్కడి నుంచి ఎక్కడికి కలుస్తుందో, ఎవరికి ప్రయోజనం చేకూరుతుందో ప్రత్యక్షంగా చూపించారు. కాలనీ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వాస్తవాలను తెలుసుకున్నారు. ఈ పనులు ప్రాంతానికి ఎంతో మేలు చేస్తాయని అభిప్రాయపడ్డారు. అయితే అపోహలు సృష్టించిన బీజేపీ నాయకులు మాత్రం హాజరు కాలేదు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం సుమారు ?6 కోట్ల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేస్తుంటే కొందరికి ఎందుకు అభ్యంతరం? నేను ఎవరినీ వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోను. కానీ ప్రజల ప్రయోజనాలను అడ్డుకుంటే రాజకీయంగా సమాధానం ఇవ్వాల్సి వస్తుంది" అని స్పష్టం చేశారు. ప్రజల కోసం చేసే మంచి పనులను స్వాగతించి, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడం కాకుండా ప్రజల ప్రయోజనార్థం సహకరించాలని పిలుపునిచ్చారు.



కాలనీలు శతవాహన కాలనీ, ఎస్బిహెచ్. 1,2,3,కాకతీయ కాలనీ, మైత్రి నగర్, దనాపురం, సౌభాగ్య నగర్, అధికారి నగర్, జానప్రియ అపార్ట్మెంట్స్, మనీపూరి కాలనీ, కుమ్మర బస్తి, కామేశ్వర కాలనీ, కృష్ణ నగర్ 1,2,జన ప్రియా కాలనీ, నూరి ఎంక్లవే, బ్రిందవన్ కాలనీ, వద్దర బస్తి మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ప్రమాణ--2026

## అలరించిన సాంకేతిక--సాంస్కృతికోత్సవాలు... విద్యార్థులలో మిన్నంటిన కోలాహలం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఎంతో ఆసక్తిగాఎదురు చూసిన వార్షిక సాంకేతిక--సాంస్కృతికోత్సవాలు ప్రమాణ--2026 శనివారం నిర్వహించిన ఈడీఎం--డీజే నైట్‌తో ఘనంగా ముగిశాయి. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ వేడుకలకు విద్యార్థులు, అతిథులు, ఇతర కళాశాలల నుంచి వచ్చిన యువత నుంచి విశేష స్పందన లభించింది. గీతం హైదరాబాద్ ప్రాంగణం సాంకేతికత, సృజనాత్మకత, సాంస్కృతిక వ్యక్తీకరణల శక్తివంతమైన సంగమంగా మారింది.ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు బోయపాటి శ్రీను ప్రమాణ--2026ను లాంఛనంగా ప్రారంభించి, విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపు సాగాలని ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. అలాగే ప్రముఖ భారతీయ సినిమా దర్శకుడు, స్క్రీన్ రైటర్ హరీష్ శంకర్ విద్యార్థులు తమ కలలను ఆసక్తి, ధైర్యంతో అనుసరించాలని ఉత్సాహభరితంగా సూచించారు. గ్రాండ్ ఆటో ఎక్స్‌పోతో ఆరంభమైన ప్రమాణ--2026, విద్యార్థుల ప్రతిభను వెలికితీసే పలు సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా నిలిచింది. సాంస్కృతిక సాయంత్రాల్లో ది డెక్కన్ ప్రాజెక్ట్ హెడ్‌లైనర్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. ప్రఖ్యాత నేపథ్య గాయని గీతా మాధురి తన శ్రావ్యమైన గాత్రవిన్యాసంతో అందరినీ మంత్రముగ్ధులను చేయగా, అనంతరం జరిగిన హై--ఎనర్జీ డీజే కార్యక్రమం యువతతో చిందులేయించింది.ముగింపు వేడుక విద్యార్థుల కేరింతలతో మార్మోగింది. కాశ్యప్ -- ది మ్యూజికల్ సెన్సేషన్, డీజే స్వాట్రెక్స్‌ల అద్భుతమైన ప్రదర్శనతో గ్రాండ్ ఫినాలే ఉత్సాహం రెట్టింపై, మరపురాని ఈడీఎం అనుభూతిని అందించింది. నృత్యాలు, సంగీతం, స్కిట్లు, సాంస్కృతిక పోటీలు విద్యార్థులకు తమ ప్రతిభ, సృజనాత్మకతను ప్రదర్శించడానికి విశేష వేదికగా నిలిచాయి.హైదరాబాద్ చుట్టుపక్కల కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులను ఆకర్షించిన ప్రమాణ--2026, ఆరోగ్యకరమైన పోటీతో పాటు సహకార స్ఫూర్తిని పెంపొందించింది. గీతం హైదరాబాద్ నాయకత్వం తీసుకున్న సమర్థవంతమైన ప్రణాళికలు, నిరంతర మద్దతు ఈ వేడుకను సజావుగా నిర్వహించడానికి దోహదపడ్డాయి. ప్రమాణ--2026 ద్వారా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మరోసారి ఆవిష్కరణ, ప్రతిభ, సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే తన నిబద్ధతను చాటుకుంటూ, సృజనాత్మకత--శ్రేష్ఠతలకు కేంద్రంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది

# వైదేహినగర్ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమం

## హాజరైన తాజా మాజీ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, మాజీ కార్పోరేటర్ రాజశేఖర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్ కాలనీలో వచ్చే నెల మార్చ్ 25, 26 తేదీలలో జరుగనున్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం దశమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో శనివారం నిర్వహించిన శ్రీ వల్లభ మహా గణపతి, శ్రీ వీరాంజనేయ స్వామి వార్లకు ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తాజా మాజీ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్థలిపురం డివిజ. మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు నారాయణరావు, సెక్రటరీ శ్రీనివాసులు, కోశాధికారి ఎం లీలానాద్, బిజెపి డివిజన్ పార్టీ అధ్యక్షులు విష్ణువర్దన్‌రావు, ప్రధాన కార్యదర్శి విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 281 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్‌లో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా శనివారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె. ఎం. ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రదర్శనలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రముఖ శాస్త్రవేత్త సి. వి. రమణ తన పరిశోధనల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన "రామన్ ఎఫెక్ట్" శాస్త్ర లోకంలో విశిష్ట స్థానం సంపాదించిందని తెలిపారు. ఆ పరిశోధనకు గాను ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డే నిర్వహించుకుంటున్నామని చెప్పారు. ఆయన 07-11-1888 లో తమిళనాడులోని తిరుచినాపల్లిలో జన్మించారన్నారు. ఆయనకు 1929 లో నైట్ హుడ్ అవార్డు తో బ్రిటిష్ వారు సత్కరించారని, 1930లో ప్రపంచ నోబుల్ కమిటీ వారు నోబెల్ అవార్డుతో సత్కరించారన్నారు, 1954లో భారత ప్రభుత్వం మొట్టమొదటి భారతరత్న అవార్డుతో సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రఘుశ్రీకి సత్కారం!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కమలాకర మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ 35వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ కవి తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కార గ్రహీత రఘుశ్రీ( మానస - సంస్థ అధినేత)ను ఆత్మీయంగా సత్కరించారు.ఈ కార్య క్రమము లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ వైస్ చాన్స్ లర్ వెలుదండ నిత్యానందరావు ( తెలుగు యూనివర్సిటీ) అతిథులుగా పాల్గొన్నారు

# జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పంచశీల స్కూల్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మూసాపేటలోని పంచశీల స్కూల్ లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు చేసి, విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన పరికరాలు మరియు నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థుల సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రంపై జిజ్ఞాస, ఆవిష్కరణా తపన పెంపొందాలని పేర్కొన్నారు. భారత దేశానికి కీర్తి తెచ్చిన మహానుభావుడు సివి రామన్ జీవిత విశేషాలు, ఆయన చేసిన పరిశోధనల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# జూబ్లీహిల్స్ శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించిన వైజ్ఞానిక ప్రదర్శన






హైదరాబాద్, మేజర్‌న్యూస్:జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా శ్రీచైతన్య జూబ్లీహిల్స్ పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆహూతులను అలరించడమే కాక విద్యార్థులలోని సృజనాత్మకత శక్తిని, వైజ్ఞానిక శాస్త్రం పట్ల విద్యార్థులకు ఉన్న అభిరుచిని తెలియజేసింది. శనివారం మధ్యాహ్నం 1గంటలకు ప్రముఖ ఐటి రంగ నిపుణులు ఎండి ముజాయిద్, పాఠశాల ప్రిన్సిపాల్ నిరోషాలచే ప్రారంభించబడిన ఈ కార్యక్రమం సాయంత్రం 4.30ని॥ల వరకు కొనసాగింది. భౌతిక, రసాయనిక,జంతు, వృక్ష శాస్త్రాలకు సంబంధించిన అనేక నమూనాలను సైన్స్ ఉపాధ్యాయుల సహకారంతో అద్భుతంగా తయారు చేశారు. ముఖ్యంగా ఎంపిఎల్ విద్యార్థులచే నిర్వహించబడిన మెడికల్ క్యాంప్, 'సి' బ్యాచ్ విద్యార్థులచే



తయారు చేయబడిన ఇంటిగ్రేటెడ్ స్మార్ట్ సోలార్ హెూమ్ అండ్ క్రాప్ పొటెక్షన్ సిస్టమ్, 6వ తరగతి విద్యార్థులచే తయారు చేయబడిన కార్బన్ ప్యూరిఫికేషన్ (కార్బన్ శుద్ధీకరణ) నమూనాలు ఎంతగానో అలరించి, ఆలోచింపజేశాయి. ఈసందర్భంగా ముజాయిద్ మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలను దర్శించడం, ప్రదర్శించడం రెండూ విద్యార్థులలోని అంతర్లీన శక్తిని, మేధా సంపత్తిని వెలికి తీస్తాయని తెలియజేశారు. నమూనాలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఈజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత, అకడమిక్ కోఆర్డినేటర్ జయకుమార్, డీన్ బ్రహ్మయ్య సిఅండ్ఎం ఇన్‌చార్జ్ రియాజ్, ఐపిఎల్ ఇన్‌చార్జ్ శరణ్, ప్రైమరీ కోఆర్డినేటర్ సునీత, ప్రైమరీ ఇన్‌చార్జ్ దీప్తి, ఎఓ శివ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈకార్యక్రమం విజయవంతం కావడానికి అనుక్షణం శ్రమించి విద్యార్థులకు సహకరించిన వైజ్ఞానిక శాస్త్ర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ నిరోష ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలను అందంగా రంగురంగులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సహకరించిన ఆర్ట్ మాస్టర్ రమేశ్‌ను అందరూ అభినందించారు.


# పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది : పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్ పల్లి (పార్ట్) డివిజన్లకు చెందిన 52 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీషాదీ ముబారక్ పథకం కింద మొత్తం ?52,06,032 ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ , మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు ఇతర నాయకులతో కలిసి చెక్కులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను



సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చిన్నారుల్లో సృజనాత్మకత వెలికితీసే వేదికగా విద్యా - వైజ్ఞానిక ప్రదర్శనలు



ఆల్విన్ కాలనీ మేజర్ న్యూస్:చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంలో విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు కీలక పాత్ర పోషిస్తాయని ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి పేర్కొన్నారు. జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో ఉన్న ఎస్ఆర్‌డిజీ పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన విద్యా--

**జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా ఎస్ఆర్‌డీజీ పాఠశాలలో ఘనంగా నిర్వహణ**

వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చిన్నతనం నుంచే పిల్లలు ఆసక్తి చూపుతున్న రంగాల్లో వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో అద్భుతాలు సృష్టించే శక్తి వారికి ఉంటుందని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి సమయానికి ప్రోత్సాహం అందించాలని సూచించారు. విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడే శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు రూపుదిద్దుకుంటారని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రదర్శనలో విద్యార్థులు సైన్స్ మోడళ్లు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రాజెక్టులు, సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ప్రదర్శన విద్యార్థుల్లో విజ్ఞానాసక్తిని పెంపొందించడంతో పాటు సృజనాత్మకతకు వేదికగా నిలిచింది.

# బిలియనీర్స్ నెట్‌వర్క్ కాన్‌క్లేవ్-2026

**విజనరీలు, పరిశ్రమ నాయకులు, యువ ఎంట్రప్రెన్యూర్లు ఒకే వేదికపైకి**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా వ్యాపార రంగంలో ముందంజలో ఉన్న నాయకులు, పెట్టుబడిదారులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, గ్రోత్ స్ట్రాటజిస్టులను ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా బిలియనర్స్ నెట్‌వర్క్ కాన్‌క్లేవ్--2026, మాదాపూర్ ఐటిసి కోహినూర్ లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రాకేశ్ స్వామి (గ్రూప్ ప్రెసిడెంట్ ఢ హెడ్ కార్పొరేట్ అఫైర్స్, గోద్రెజ్ ఇండస్ట్రీస్ (గ్రూప్), తో పాటు తస్నీమ్ షరీఫ్ (ఇంటర్నేషనల్ స్ట్రాటజిస్ట్), సుమిత్ తివారి (ఫౌండర్ ఢ సీఈవో టైమస్ లగేజ్ నాసిక్), మరియు ప్యానలిస్ట్ సభ్యులుగా విమల్ పార్వల్ (అసోసియేట్ డైరెక్టర్, ఛాయిస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ముంబై), రవి వర్మ (స్ట్రాటజిక్ అడ్వైజర్ ఢ సీరియల్ ఎంటర్ప్రెన్యూర్ మార్క్యు బ్రాండ్స్ లైక్ ఏషియన్ పెయింట్స్ ఐడియా సెల్లులార్ హెచ్డిఎఫ్సి అండ్ ఐసిఐసిఐ), సుమేష్ బాలకృష్ణన్ (సిఓ ఫౌండర్ అండ్ సిఎఫ్ఓ, కాగ్నిడా. ఏఐ) కలిసి పాల్గొన్నారు. బిలియనీర్ మైండ్‌సెట్"లి అనే ప్రధాన అంశంతో ఈ సమావేశం కొనసాగింది. ఆర్థిక సంపదకే కాకుండా దూరదృష్టి, విస్తరణ ఆలోచన, ప్రభావవంతమైన చర్యలే నిజమైన నాయకత్వానికి కొలమానం అన్న సందేశాన్ని నిర్వాహకులు దీపిక స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దీపికా మహేశ్వరి మాట్లాడుతూ, "బ్యాంకులో ఉన్న డబ్బుతో కాదు,



దృష్టి పరిమాణంతో, ఆలోచన విస్తృతితో, ప్రభావంతోనే బిలియనీర్‌ను నిర్వచించాలి" అని పేర్కొన్నారు. దేశంలోని పలు నగరాల నుంచి పరిశ్రమాధిపతులు, కార్పొరేట్ నిర్ణయాధికారులు, పాలసీ ప్రభావకులు, పెట్టుబడిదారులు, మహిళా వ్యాపారవేత్తలు, యువ స్టార్టప్ స్థాపకులు పాల్గొననున్నారు. కీనోట్ ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు, ప్రత్యేక నెట్‌వర్కింగ్ సెషన్లు నిర్వహించనున్నారు. ఇన్నోవేషన్, ఎగుమతులు, స్కేలబిలిటీ, సస్టైనబుల్ గ్రోత్ వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి.

## ఓయూలో మార్చి 15న తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల మార్చి 15న తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. శనివారం తెలంగాణ ఉద్యమకారుల సమావేశంను బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికి 250 గజాలు ఇంటి స్థలం, పింఛన్ , గుర్తింపు కార్డు ఇవ్వాలనీ ప్రధాన డిమాండ్ చేశారు. ఈ సమ్మేలోనికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులు వేల సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు కమిటీల అధ్యక్షులను ప్రకటించారు. ఉద్యమకారుల సంఘం చైర్మన్ గా కేయూ కి చెందిన డాక్టర్ చిర్రా రాజు గౌడ్, అధ్యక్షులుగా టి యు కి చెందిన ఎండల ప్రదీప్, కన్వీనర్ గా ఓయూ కి చెందిన ఎండి రహీమ్ ,తెలంగాణ మహిళా సంఘం అధ్యక్షురాలుగా వరలక్ష్మి లను నియమించడం జరిగింది. అదేవిధంగా మార్వాడి గో బ్యాక్ చేసి చైర్మన్ గా పగిడిపల్లి శ్యామ్ (తెలంగాణ శ్యామ్), కన్వీనర్ గా రాములు నేత పగిడి మర్రి , తెలంగాణ కార్మిక సంఘం అధ్యక్షులుగా చందూలాల్ నాయక్ , తెలంగాణ ఉద్యమకారుల సంఘం కో చైర్మన్ గా తోట హరీష్ లను నియమించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మీసాల మల్లేష్, డాక్టర్ బొమ్మెర స్టాలిన్, శ్రీనాథ్ వడ్డెర,కుమార్ సాగర్, సంజయ్ గౌడ్, బుర్ర సురేష్, మేడి విజయ్, బోరెల్లి సురేష్ , కోటగిరి ఉషారాణి, నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీ కృష్ణా నగర్‌లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ప్రీ–ప్రైమరీ విభాగం (యూకేజీ) విద్యార్థుల కోసం 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్లే–స్కూల్ విద్యను పూర్తి చేసుకుని ప్రాథమిక విద్యలోకి (ఒకటో తరగతి) అడుగుపెడుతున్న చిన్నారులకు ఈ సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్: ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ అధికారి సుమన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును కాంక్షిస్తూ, ఆయన చేతుల మీదుగా చిన్నారులకు 'గ్రాడ్యుయేషన్ క్యాప్స్' మరియు 'సర్టిఫికేట్స్' అందజేశారు. అలరించిన చిన్నారుల ప్రదర్శనలు: వేడుకలో భాగంగా విద్యార్థులు తమ చిట్టి పొట్టి మాటలతో చేసిన ప్రసంగాలు, బుడిబుడి నడకలతో చేసిన నృత్య ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా అలరించాయి. తమ పిల్లల తొలి విద్యా మైలురాయిని చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ శిరీష శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# న్యాయవాది వీరమళ్ళకృష్ణ ఇక లేరు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః రైల్వేకోడూరు రాంనగర్‌కు చెందిన వీరమళ్ళ కృష్ణ(54) ఇక లేరు. అనారోగ్యంతో కాలేయ సంబంధ వ్యాధితో గత కొంత కాలంగా ఇబ్బంది పడుతున్నారు. ఒక న్యాయవాదిగా , ఐటీఐ కాలేజీ నిర్వాహకునిగా , అభ్యుదయ వాదిగా మంచి పేరున్న వీరమళ్ళ కృష్ణ మృతికి సమాజసేవకులు వీరమళ్ళ నాగేశ్వరమ్మ ,రమాదేవి ఓ పత్రికాప్రకటనలో సంతాపం తెలిపారు. ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కృష్ణ ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# నేడు ప్రశ్నించేతత్వంపై దాడి..




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నేడు మన దేశ తార్కిక, లౌకిక సంస్కృతిపై ఒక పథకం ప్రకారం దాడి జరుగుతున్నదని, నేటి సైన్స్ దినోత్సవాన ఈ దాడి పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేయడమే సైన్స్ డే స్ఫూర్తి అని ప్రముఖ శాస్త్రవేత్త, కవి, రచయిత, డాక్యుమెంటరీ ఫిలిం మేకర్ గౌహర్ రజా పిలుపునిచ్చారు. దేశానికి దొంగ బాబాల నుంచి అతిపెద్ద ముప్పు పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం, జన విజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా జెవివి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో డా. గౌహర్ రజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా రాజా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గౌహర్ రజా ప్రసంగించారు. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అత్యధిక ప్రాధాన్యమిచ్చిన శాస్త్రీయ దృక్పథం 2014 తర్వాత క్షీణ దశకు చేరిందన్నారు. ప్రస్తుత ప్రధానమంత్రి ఆషామాషీగా చేస్తున్నట్లు కనపడుతున్న ప్రతి ప్రకటన వెనక కుట్ర దాగుందని, ఇది సమాజానికి ఎంతో చేటు చేస్తుందని గౌహర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రగతిశీల వాదులంతా ఒక తాటి పైకి రావాలని, జన విజ్ఞాన వేదిక వీళ్ళందరినీ కలుపుకుపోయే బాధ్యత చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ రియాజ్ అహ్మద్ విజ్ఞప్తి చేశారు. సైన్స్ ఫలితాలు ప్రజలదాకా చేరినప్పుడే జెవివి లక్ష్యం పూర్తిస్థాయిలో నెరవేరినట్లని జెవివి శాస్త్ర ప్రచార సబ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ రామచంద్రయ్య అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళల భద్రత మరింత ఆందోళనకరంగా మారిందని జన విజ్ఞాన వేదిక సమత సబ్ కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ డాక్టర్ పి. రజని అభిప్రాయపడ్డారు. ఆల్ ఇండియా సైన్స్ పీపుల్స్ నెట్వర్క్(ఏఐపిఎస్ ఎన్) రూపొందించిన "ఫ్యూచర్ ఆఫ్ ఇండియా" పోస్టర్ ని ఈ సందర్భంగా వక్తలు విడుదల చేశారు. అనంతరం జెవివి హైదరాబాద్ నగర కమిటీ ఇటీవల నిర్వహించిన షార్ట్ ఫిలిం కంటెస్ట్ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలు సంస్థల శాస్త్రవేత్తలు, మేధావులు, అనేక ప్రజా సంఘాల నాయకులు, కళాశాలల కరస్పాండెంట్లు, జెవివి సీనియర్ నేతలు ప్రొఫెసర్ విజయలక్ష్మి, రావుల వరప్రసాద్, మోహన్, ప్రొ.మమత, హైదరాబాద్ నగర నాయకులు చంద్రశేఖర్, రవీంద్ర బాబు, డా.భరత్, విద్యాసాగర్, వేణుగోపాల్, కిరణ్, శాంతి ఇషాన్, ఎల్.వేణుగోపాల్, రాహుల్, రాజేశ్, రాజశేఖర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆఫీసర్స్ కాలనీలో జనరంజకంగా రావణ బ్రహ్మ ఏక పాత్రాభినయం

### భక్త కన్నప్ప పౌరాణిక పద్య నాటక ప్రదర్శన



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో మెదరన్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో ఆఫీసర్స్ కాలనీ, సాయినాథపురంలో బాపనపల్లి వెంకటస్వామి చే రావణ బ్రహ్మ ఏక పాత్ర అభినయం, ఆహ్లాద క్రియేటివ్ థియేటర్ హైదరాబాద్ వారిచే శ్రీ కాళహస్తీశ్వర సాయుజ్యమ్ భక్త కన్నప్ప పౌరాణిక పద్య నాటక ప్రదర్శనలు జన రంజకంగా జరిగాయి. అచ్యుతుని శివ రాం ప్రసాద్ రచన, దర్శకత్వంలో అద్దేపల్లి రాజ్‌కుమార్ నిర్వహణలో ఆహూతులను ఆకట్టుకున్న నాటక ప్రదర్శనలో నీలగా సురభి రమాలక్ష్మి, శివారెడ్డి, సన్నిధి సూర్యనారాయణమూర్తి, గూడెం దొరగా వడ్డే సూర్యప్రకాష్, నీలకంఠ శాస్త్రిగా దీపికా ప్రసాద్, బృంగిగా సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, నందిగా అద్దేపల్లి రాజ్‌కుమార్, జంగమయ్యగా కొమరవోలు శ్రీనివాస్‌రావు, తికమకగా మల్లాది వెంకటరమణలు నటించి మెప్పించార. ప్రదర్శనకు డప్పు అనిల్‌కుమార్, సంగీతం నామా చంద్రబాబునాయుడులు అందించగా ఆహార్యం బాపన్‌పల్లి వెంకటస్వామి రంగాలంకరణ సురభి సంతోష్‌లు అందజేశారు. ఈనెల 27 సాయంత్రం జరిగిన ఈ నాటక ప్రదర్శన ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కాలనీల వాసులు, ప్రేక్షకులు నేడు వస్తున్న సినిమాల కంటే నాటక ప్రదర్శనలు ఎంతో ఆసక్తిగా వస్తున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణితశాస్త్ర దినోత్సవం

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బీహెచ్ఈఎల్ టౌన్ షిప్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి బోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.. కవిత. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ జీవితం, సాధించిన విజయాలు, ఎదుర్కొనే సవాళ్లపై విద్యార్థులకు అవగాహన కల్పించి వారి లో స్ఫూర్తిని నింపడం తో పాటు, వారికి గణితం పట్ల ఆసక్తి కలిగించడానికి ఈ విధమైన కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు.ఆయన జీవించినది కేవలం 32 సంవత్సరాలు మాత్రమే. ఆయన గణితశాస్త్రంలో సాధించిన ప్రగతిని గుర్తించి ఆయన గౌరవార్థం కేంద్ర ప్రభుత్వం ఒక తపాలా బిళ్ళను విడుదల చేయడంతో పాటు ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం 2012 నుంచి ప్రకటించి అమలు చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్య ప్రకాష్ , సైన్స్ అధ్యాపకులు




డాక్టర్ అనురాధ, జ్యోతిర్మయి, మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠాపన



దుండిగల్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్పల్లి డివిజన్ వినాయక్ నగర్ ఇందిరమ్మ కాలనీలో శ్రీశ్రీశ్రీ విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వేదమంత్రాల నడుమ కుంభాభిషేకం, ప్రత్యేక హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ, విజయ గణపతి స్వామి ఆలయ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, శివనూరి మల్లేష్, ప్యాక్స్ డైరెక్టర్ జీతయ్య, దుండిగల్ సర్కిల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సత్తయ్య గౌడ్, సోమయ్య, వెంకట్ రావు, శ్యామ్ రావు, మోహన్ రావు, మధు జోగి, శంకర్, వెంకటయ్య, ఖలీం, సద్దాం, శివరామరాజు, ధర్మారెడ్డి, రవి నాయక్, చందు తదితర స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భవిష్యత్ శాస్త్రవేత్తల ప్రతిభకు వేదికగా న్యూ విజన్ టాలెంట్ స్కూల్ సైన్స్-కల్చరల్ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భరత్ నగర్ కాలనీలోని శ్రీ న్యూ విజన్ టాలెంట్ స్కూల్ లో నిర్వహించిన "సైన్స్ అండ్ టుడే" సాంస్కృతిక కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది సమన్వయంతో విద్యార్థి--విద్యార్థినులు శాస్త్రీయ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి , టెంపుల్ కమిటీ సభ్యులు మూర్తి హాజరై విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు. కార్యక్రమ నిర్వహణ అద్భుతంగా సాగిందని నిర్వాహకులను అభినందించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగిరెడ్డి మాట్లాడుతూ, "నేటి బాలురే రేపటి పౌరులు. ప్రతి విద్యార్థి నైపుణ్యాన్ని పెంపొందించుకొని దేశ అభివృద్ధికి తోడ్పడాలి" అని పేర్కొన్నారు.

## విజ్ఞానాన్నందించిన వైజ్ఞానిక ప్రదర్శన !




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : చిన్నపిల్లల వైజ్ఞానిక ప్రదర్శన ఎనలేని విజ్ఞానాన్ని అందించిందని ప్రొఫెసర్ రామచంద్రయ్య అన్నారు. హైదరాబాద్ మహానగరంలో చదువుకుంటున్న విద్యార్థులు వ్యవసాయంపై అత్యాధునిక శాస్త్ర విజ్ఞానాన్ని ఎలా ఉపయోగించాలనే ప్రదర్శనలను ప్రదర్శింప చేయడం, వాటి గురించి చక్కగా వివరించడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ట్రాఫిక్ తో వస్తున్న సమస్యలు, మైక్రో ప్లాస్టిక్ తో వస్తున్న సమస్యలు - వాటి దుష్ప్రభావాలు, ఏఐ, రోబోటిక్ ఉపయోగాలు వంటి ప్రదర్శనల ద్వారా గొప్ప విజ్ఞానాన్ని అందించారన్నారు. నేషనల్ సైన్స్ డే (సివి రామన్ జయంతి) ని పురస్కరించుకొని తెలంగాణ బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "శాస్త్ర సాంకేతికత - భారత దేశ భవిష్యత్తు" అంశంపై నిర్వహించిన సెమినార్ కు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. బాలోత్సవం కమిటీ కార్యదర్శి ఎన్. సోమయ్య పాల్గొన్నారు కార్యక్రమానికి తెలంగాణ బాలోత్సవం కమిటీ సభ్యులు సుజావతి అధ్యక్షత వహించగా బుచ్చిరెడ్డి, మహేష్ దుర్గే, 350 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోషకాహారం ఆరోగ్యానికి పునాది : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : "మంచి పోషకాహారం మీ శరీరానికి, మనసుకు శక్తినిస్తుంది. దీర్ఘకాలిక ఆరోగ్యానికి, వ్యాధి నివారణకు ఇది బలమైన పునాది" అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్‌లో ఉన్న సన్ రైస్ మోడల్ స్కూల్లో పోషకాహార దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, సమయానికి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని తెలిపారు. ఆహారమే మీ ఔషధంగా ఉండనివ్వండి, మీ ఔషధమే మీ ఆహారం కావాలని సూచించారు. మీరు తీసుకునే ఆహారం ఒక బ్యాంకు ఖాతా వంటిదని, శరీరానికి మంచి ఆహార ఎంపికలు మంచి పెట్టుబడుల వంటివని వివరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్, బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, ప్యాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, ప్యాక్స్ డైరెక్టర్లు జీతయ్య, ఈ. శ్రీనివాస్, యువ నాయకులు విష్ణు, భాను, ఇతర నాయకులు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మబండలో ఇంటింటికీ చెత్త సేకరణపై కఠిన తనిఖీలు

**సాట్ ఆటోకు చెత్త ఇవ్వని గృహాలకు నోటీసులు అతికింపు**




ఆల్విన్ కాలనీ మేజర్ న్యూస్, ఆల్విన్ కాలనీ సర్కిల్లో పారిశుధ్య వ్యవస్థ అమలుపై అధికారులు కఠిన వైఖరి అవలంబిస్తున్నారు. సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ మహాత్మా గాంధీ నగర్ ప్రాంతంలో ఇంటింటికీ చెత్త సేకరణపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.
ఈ తనిఖీల్లో సేకరణకు అనుసంధానించబడిన సాట్ ఆటోకు చెత్త ఇవ్వకుండా నిర్లక్ష్యం ప్రదర్శించిన గృహాలను గుర్తించారు. సంబంధిత ఇళ్ల వద్ద నిబంధనల ప్రకారం నోటీసులు అతికించి, ప్రతిరోజూ చెత్తను సేకరణ వాహనానికి అందజేయాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని పక్షంలో జరిమానాలు విధించే అవకాశముందని అధికారులు హెచ్చరించారు. ప్రాంతంలో చెత్త నిల్వలు, వీధుల పరిశుభ్రత, పారిశుధ్య సిబ్బంది పనితీరు తదితర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. స్వచ్ఛమైన వాతావరణం కోసం ప్రతి గృహం బాధ్యతగా వ్యవహరించాలని, ఇంటింటికీ చెత్త సేకరణ వ్యవస్థకు సంపూర్ణ సహకారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.
సర్కిల్ పరిధిలో పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని చాముండేశ్వరి స్పష్టం చేశారు.

# అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

**- సీఐ తిమ్మప్ప ఆధ్వర్యంలో అవగాహన డ్రైవ్ - ఐడిఎల్ సరస్సు వద్ద హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై వాహనదారులకు మార్గదర్శనం**

కూకట్‌పల్లి మేజర్ న్యూస్: రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచే దిశగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగుతాయని కూకట్‌పల్లి ట్రాఫిక్ సిఐ తిమ్మప్ప తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ఐడిఎల్ సరస్సు పరిసర ప్రాంతంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు సీఐ తిమ్మప్ప స్వయంగా పర్యవేక్షించి, వాహనదారులతో నేరుగా ముచ్చటిస్తూ భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు. సీట్‌బెల్ట్, హెల్మెట్ ధరించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా ప్రాణరక్షణ చర్య అని సీఐ తిమ్మప్ప స్పష్టం చేశారు. "చిన్న నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారి తీస్తుంది. ప్రతి ప్రయాణం సురక్షితంగా ముగియాలంటే హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి," అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సత్యనారాయణ, ఫిలిప్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని




వాహనదారులకు అవగాహన కల్పించారు. నియమాలు పాటించని వారికి హెచ్చరికలు జారీ చేయడంతో పాటు, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అనుసరించాలని సూచించారు.

# పారిశుధ్య ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి.. ఉప కమిషనర్ చాముండేశ్వరి

**- హైదర్‌నగర్ లింక్ రోడ్డులో ఆకస్మిక తనిఖీలు - డస్ట్‌బిన్‌లు లేకుండా వ్యాపారం చేసిన పండ్ల వ్యాపారులకు జరిమానాలు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :పారిశుధ్య ప్రమాణాలను కచ్చితంగా అమలు చేసే దిశగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి తెలిపారు.ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని హైదర్‌నగర్ లింక్ రోడ్డులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆల్విన్ కాలనీ సర్కిల్--51 డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో డీఈ--ఎస్‌డబ్ల్యూఎం, ఏఈ--ఎస్‌డబ్ల్యూఎం అధికారులతో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. మునుపే పలు మార్లు సూచనలు ఇచ్చినప్పటికీ డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయకుండా రోడ్డుపై పండ్ల వ్యాపారం కొనసాగిస్తున్న వ్యాపారులను గుర్తించి జరిమానాలు విధించారు. వ్యాపార స్థలాల్లో పరిశుభ్రత పాటించడం, చెత్తను డస్ట్‌బిన్‌లలోనే వేయడం తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు.
పరిసరాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఇకపై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుభ్రమైన వాతావరణం కోసం వ్యాపారులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పాపిరెడ్డి నగర్‌లో మెగా రోబోఫెస్ట్ సైన్స్ మేళా ఘనంగా ముఖ్య అతిథిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరు



ఆల్విన్ కాలనీ మేజర్ న్యూస్ : పాపిరెడ్డి నగర్‌లోని రెయిన్బో హై స్కూల్‌లో నిర్వహించిన 'మెగా రోబోఫెస్ట్ & సైన్స్ మేళా' కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. పాఠశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఇతర నాయకులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి విజ్ఞాన ఆధారిత కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా వారిని చురుకుగా మారుస్తాయని పేర్కొన్నారు. చిన్న వయసులోనే సైన్స్, టెక్నాలజీపై ఆసక్తి పెంపొందిస్తే భవిష్యత్తులో తమకంటూ స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన అన్నారు. పాఠశాలలు విద్యతో పాటు ఆవిష్కరణాత్మక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన రోబోటిక్స్ మోడళ్లు, శాస్త్రీయ ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చర్ల రామకృష్ణారెడ్డి, గద్దం రాజేశ్వర్ రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పరిశుభ్రతలో రాజీ లేదు: జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్



ఆల్విన్ కాలనీ మేజర్ న్యూస్, పరిసరాల పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం కీలకమని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ పునరుద్ఘాటించారు.ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి, డీఈ--ఎస్‌డబ్ల్యూఎం, ఏఈ--ఎస్‌డబ్ల్యూఎం, ఎస్ఆర్పీ, సంబంధిత ఎస్ఎఫ్ఏలు కలిసి జోనల్ కమిషనర్ అడ్డగుట్ట ప్రాంతాన్ని సమగ్రంగా పరిశీలించారు. చెత్త నిల్వలు, డ్రైనేజీ పరిస్థితులు, పారిశుధ్య సిబ్బంది హాజరు, ఇంటింటికీ చెత్త సేకరణ వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రత కోసం ఇంటింటికీ చెత్త సేకరణ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడం అత్యవసరం అని అన్నారు. ప్రతి గృహం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛమైన వాతావరణాన్ని సృష్టించగలం. నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదు," అని స్పష్టం చేశారు.సర్కిల్ పరిధిలో పారిశుధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరిచే దిశగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## 'కళ ప్రజల కోసం!'-మాడుగుల కృష్ణమోహన్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ,రవి అండ్ రవి ఆర్ట్స్అసోసియేషన్ ఆధ్వర్యంలో సందేశాత్మక నాటికల ప్రదర్శన నిర్వహిస్తున్నారు. శ్రీరామానుజాచార్య కళామందిరం(నెహ్రూనగర్) మల్లాపూర్‌లో ఈ ప్రదర్శనలు మార్చి 8, 9తేదీల్లో సా.6గం.లకు నిర్వహించనున్నట్లు సంస్థకార్యదర్శి మాడుగుల కృష్ణమోహన్( దర్శకుడు) ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. కొండికర్ల లక్ష్మణ్‌సాయి,రామాయణం సత్యనారాయణ,జి.మనుప్రియ, ఐరేని రమేశ్‌గౌడ్, ఆర్.ప్రసాద్, సురభిరాయలు,,ఓలేటి శ్రీనివాసాచార్యులు,ఎంవీఎస్ ఫణీంధర్, ఎంవీఎస్ సాయి పవన్, జంగయ్యగౌడ్,గోవింద్ సత్యనారాయణ,బుర్రా శివరాకృష్ణ,నాగ వెంకట సాయికృష్ణలు 2 నాటికల్లో నటిస్తున్నారు.ప్రమీలాకాపురం, చైతన్యకిరణం-2 సందేశాత్మక నాటికలను ప్రదర్శిస్తునట్లు మాడుగుల తెలిపారు. 'కళ కళ కోసం కాదు ప్రజలకోసమనేది' తమ నినాదమని ఆయన తెలిపారు.

## అనారోగ్యంతో 'వేదాశ్విని' పాలిటెక్నిక్‌విద్యార్థిని మృతి!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : నగరంలో రామాంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ఎలక్ట్రికల్ డిప్లమో ఫైనల్ ఇయర్ చదువుతున్న వేదాశ్విని(19) అనారోగ్యంతో మరణించింది. కరీంనగర్ ఎలబాక గ్రామానికి చెందిన వేదాశ్విని కొంతకాలంగా జాండిస్‌తో బాధపడుతూ అది తీవ్రం కావడంతో ఆమె కుటుంబసభ్యులు నగరంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యానికి ఆర్థికస్తోమత లేకున్నా విద్యార్థులు,సొంత గ్రామానికి చెందిన స్థానికులు, బంధువుల సహకారంతో వైద్యం చేయించినా లాభం లేకుండా పోయింది. వేదాశ్విని శనివారం ఉదయం మరణించింది. ఆమె మృతికి పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులు శోకసంద్రంలో మునిగిపోయారు.


## సైన్స్ డే....



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ మరియు క్రియేటివ్ థియేటర్ సంయుక్త నిర్వ హణలో అజయ్ మంకె నపల్లి దర్శకత్వం లో "నేషనల్ సైన్స్ డే" సందర్భంగా మొబైల్ అతిగా ఉపయోగించటం వల్ల జరుగుతున్న ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయి, ఎలాంటి మోసాలకు లోన్ అవుతున్నామ్ము, ఎన్ని కుటుంబాలు చిద్రమవుతున్నాయి వాటిపై అవగాహన కల్పిస్తూ మరియు అదే మొబైల్ ని మంచిగా ఉపయోగిస్తే కలిగే ప్రయోజనాలను వివరిస్తూ "మొబైల్ మాయ" అనే వీధి నాటికను ఉదయం తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలోని నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లో ప్రదర్శించడం జరిగింది. ఈ ప్రదర్శన తిలకించిన ప్రేక్షకులు సమాజానికి ఇప్పుడు అత్యవసరంగా కావాల్సిన సందేశాన్ని, సబ్జెక్ట్ ని అందించినందుకు ప్రశంసించటం జరిగింది. ఇలాంటి నాటకాన్ని రాష్ట్రం మొత్తం కాలేజీలలో, స్కూల్లలో, యూనివర్సిటీలలో ప్రదర్శించాలని కోరడం జరిగింది. అజయ్ మంకెనపల్లి మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతిస్తే రాష్ట్రం మొత్తం ప్రదర్శించడానికి క్రియేటివ్ థియేటర్ తరపున సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగింది.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

## అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు – నవీన్ యాదవ్



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. పేద ప్రజలు కష్ట కాలంలో ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ బీ.శంకర్‌లాల్‌నగర్‌కు చెందిన మహమ్మద్ యాసిన్‌కు మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 2.5 లక్షల రూపాయల చెక్కును నవీన్ యాదవ్ శనివారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్న సంకల్పముతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదిశగా కార్యచరణ రూపొందించుకోవడం జరిగింది. ఇందులో భాగంగా సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ లాంటి పథకాల ఫలాలు సకాలంలో అందజేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారుడు మహమ్మద్ యాసిన్ మాట్లాడుతూ చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న నాలాంటి వారికి ఈ పథకం ఎంతో ఊరటనిస్తుందని హర్షం వ్యక్తం చేస్తు ప్రభుత్వానికి, నవీన్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ నేతలు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో నలుగురు పోలీస్ అధికారుల పదవీ విరమణ

## పదవీ విరమణ పొందిన సిబ్బందికి సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆత్మీయ సన్మానం





రాయదుర్గం,మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో శనివారం జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ రిటైర్ అయిన సిబ్బందికి పెన్షన్ పత్రాలను అందజేసి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేసిన వారిలో.. చందానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్ఐ గణపురం శ్యామ్ ప్రసాద్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కె. నాగేశ్వర్ రెడ్డి, గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ కొండా సత్యనారాయణ గౌడ్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ చిర్రా సత్యనారాయణ ఉన్నారు. పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో నిస్వార్థ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న అధికారుల అనుభవాలను పంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. విధి నిర్వహణలో పోలీసులు చేసే త్యాగాల వెనుక వారి కుటుంబ సభ్యుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. భవిష్యత్తులో పోలీస్ శాఖకు అవసరమైనప్పుడు రిటైర్డ్ ఉద్యోగులు వారి సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, అడ్మిన్ ఏడీ సీపీ ఎఫ్. రెహ్మాన్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఏఓ అకౌంట్స్ వెంకట్ రెడ్డి, ఏఓ అడ్మిన్ జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమకర్, సైబరా బాద్ పోలీస్ సహకార సంఘం ఇన్ చార్జ్ జి. మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బస్తీబాట కార్యక్రమం.. మేడిబావిలో డ్రైనేజీ నీరు

## పట్టించుకోని నాయకులు, అధికారులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ సీతాఫలమండి డివిజన్‌లోని మేడిబావి బస్తీలో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. గత వారం రోజులుగా ఈ డ్రైనేజీ పొంగిపొర్లుతున్నా అధికారులు కానీ, నాయకులు గానీ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ పక్కనే ఉన్న ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. తీవ్ర దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నారు. వారం రోజులుగా సమస్య ఇలాగే ఉన్నా, ప్రతిరోజు డ్రైనేజీ పొంగిపొర్లుతున్న జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. అధికారులు సమస్యలు గుర్తించి పరిష్కారం చూపాలని కోరుతున్నారు. నిన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బస్తీబాట అనే



ప్రోగ్రాంతో బస్తీలు పర్యటించిన అధికారులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అదే బస్తీలో ఓవైపు లోకల్ లీడర్లు, మరోవైపు ఎక్స్ కార్పొరేటర్లు ఉన్నా మాకు ఇదేం పరిస్థితి అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందుతుంది : ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణా సామర్థ్యాలు పెంపొందించడంలో సైన్స్ ఫెయిర్‌లు కీలక పాత్ర పోషిస్తాయని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ఎస్ ఆర్ డిజి స్కూల్లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఆయనతో పాటు మాజీ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలను వీక్షించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిసైల్ మాన్ ఆఫ్ ఇండియాగా పేరుపొందిన ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందంజ వేయాలని సూచించారు. ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చదువుతోనే సమాజంలో మనిషికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డీన్ సతీశ్వర్, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు యాకూబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసం ఎంతో పవిత్రమైంది : ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, మత సామరస్యానికి ప్రతీకగా నిలించిందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన దావత్–ఏ – ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మానవతా విలువలతో మనిషిని మహోన్నతుడిగా మారాలన్నది ఉపవాసాల ముఖ్యోద్దేశం అని ఆయన అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్తర్, మారబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దాత్రి నాథ్ గౌడ్, అజార్, సుదేశ్, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, పవన్, శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

# వైద్య రంగంలో కొత్త మైలురాయి

## రెనోవా సెంచరీ హాస్పిటల్స్‌లో ప్రపంచ స్థాయి బిఎంటి సెల్యూలర్ థెరపీ యూనిట్ ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ బంజారా హిల్స్, రోడ్ నెం.12లోని రెనోవా సెంచరీ హాస్పిటల్స్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ సెల్యూలర్ థెరపీ యూనిట్‌ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ అత్యాధునిక కేంద్రాన్ని కిమ్స్ హాస్పిటల్స్ సీఈఓ డా. అభినయ్, రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఫౌండర్, సీఈఓ శ్రీధర్ పెద్దిరెడ్డి, క్లినికల్ లీడ్, బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ స్పెషలిస్ట్ డా. జి. వాసుబాబు, మెడికల్, హెమటో ఆంకాలజిస్ట్ డా. రాజేష్ బొల్లం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. జి. వాసుబాబు మాట్లాడుతూ... దేశంలో బ్లడ్ క్యాన్సర్లు, తీవ్రమైన రక్త రుగ్మతలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, సమయానికి అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉండటం కీలకమని అన్నారు. ఈ యూనిట్‌లో ఆటోలోగస్, అలోజెనిక్ (ఫుల్ మ్యాచ్, హాఫ్ మ్యాచ్, మ్యాచ్డ్ అన్‌రిలేటెడ్ డోనర్) బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ లతో పాటు కార్ – టి సెల్ థెరపీ వంటి అత్యాధునిక సెల్యూలర్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం శ్రీధర్ పెద్దిరెడ్డి మాట్లాడుతూ... హెపా ఫిల్టర్‌తో కూడిన సురక్షిత చికిత్సా విభాగాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, ఆధునిక ల్యాబ్ సదుపాయాలతో రక్త క్యాన్సర్లు, థలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా వంటి వ్యాధులకు అంతర్జాతీయ ప్రమాణాల వైద్య సేవలను అందుబాటు ధరల్లో అందించడమే రెనోవా లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య నిపుణులు, ఆసుపత్రి ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ప్రొ. కరుణాసాగర్‌కు సర్ సివి రామన్ ఎక్సలెన్స్ అవార్డు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: విజ్ఞానమే నా మతం, జీవితాంతం దానినే ఆరాధిస్తానని చెప్పిన విజ్ఞాన ఘని సర్ సివి రామన్ అని, జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ మరియు భౌతిక శాస్త్ర సీనియర్ ప్రొఫెసర్ వై. సి వేణుధర్ అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ ఆడిటోరియంలో భారతరత్న, నోబుల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ భౌతిక శాస్త్రంలో సాధించిన కృషిని సివి రామన్ ఎఫెక్ట్ను ప్రపంచమంతా గుర్తుపెట్టుకుంటారని అన్నారు. భారత గడ్డపై చదువుకొని సైన్స్ లో దేశ శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన మేధావి సివి రామన్ అని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ అప్పారావు అన్నారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి , ఉస్మానియా యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సత్యనారాయణ మాట్లాడుతూ సైన్స్ అనేది మన దైనందిన జీవితంలో అత్యంత కీలకమైన అంశమని అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ వైజ్ఞానిక శాస్త్రానికి వైద్యుడి లాగా మారి ప్రపంచానికి కాంతి పుంజ మై సి.వి.రామన్ నిలిచారనిఅని అన్నారు. ప్రతి సంవత్సరం జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రం నుంచి భౌతిక శాస్త్రంలో ఒక్కరికి ఇచ్చే ఈ అవార్డును గత 35 సంవత్సరాలుగా భౌతిక శాస్త్ర రంగంలో అపారమైన సేవలు అందించి ఎన్నో ప్రశంసలను అందుకుని యూనివర్సిటీలో సీనియర్ ఫిజిక్స్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న డి. కరుణాసాగర్ కు సర్ సివి రామన్ ఎక్సలెంట్ అవార్డు 2026 అందజేశామన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కరుణాసాగర్ మాట్లాడుతూ ఈ అవార్డు ద్వారా నా బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ జోనల్ కోఆర్డినేటర్ ఆఫ్ సైన్స్ ప్రొఫెసర్ బి ఎన్ రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఆర్.సాయన్న, ఉస్మానియా యూనివర్సిటీ మాజీ ఫిజిక్స్ అధిపతి ప్రొఫెసర్ జె. శివకుమార్, ప్రొఫెసర్ పి. రమ,ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ జాయిన్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ అలీ, తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది మహమ్మద్ అత్తర్ షరీఫ్, డాక్టర్ సాధన తదితరులు పాల్గొని ప్రొఫెసర్ కరుణాసాగర్ కు శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రొఫెసర్ ఆర్ సంవత్సరం . ఈ సందర్భంగా, ఫిజిక్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సాధన, టిసిసి కోఆర్డినేటర్లు జి వేణుగోపాల్ మరియు బిచ్చుకారి సూర్య పాల్గొని ప్రసంగించారు. తరువాత డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఈ సందర్భంగా ప్రొఫెసర్ డి కరుణాసాగర్ కు సర్ సివి రామన్ ఎక్సెన్స్ అవార్డు 2026 ను శాలువా, పూలమాల,ప్రశంసా పత్రం, జ్ఞాపికతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు.

# మాదాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

## డాక్టర్లను అభినందించిన మాదాపూర్ సిఐ కృష్ణ మోహన్



మాదాపూర్, మేజర్ న్యూస్: మాధాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఏ ఐ ఎన్ యు (ఏషియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ) హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించబడింది. డా. నవీన్ రెడ్డి బృందం ఈ మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. వైద్య శిబిరంలో రక్త, మూత్ర, షుగర్, రక్త పోటు, క్రియాటిన్ పరీక్షలు నిర్వహించారు. అదనంగా ఆరోగ్య సంరక్షణ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిడ్నీ ఆరోగ్యానికి సంబంధించిన క్రియాటినిన్, సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను వివరించారు. సిబ్బందికి తగినంత నీరు తరచుగా తాగాలని, ఉప్పు వినియోగాన్ని తగ్గించాలని, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలని సూచించారు. అలాగే నియమితంగా వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం సరైన ఆహార నియంత్రణ పాటించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం మాదాపూర్ సిఐ కృష్ణమోహన్ వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లను అభినందించారు.

# "మెకానికల్ బాజా సే ఇండియా 2026 3వ రోజు స్టాటిక్, డైనమిక్ ఈవెంట్స్ , సబ్జెక్టు ప్యానల్ డిస్కషన్స్"





హైదరాబాద్,మేజర్ న్యూస్: బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), నర్సాపూర్‌లో మెకానికల్ బాజా సే ఇండియా 2026 మూడోవ రోజు వివిధ విభాగాల్లో పోటీ పరీక్షలు ఉత్కంఠభరితంగా కొనసాగాయని ఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ తెలియపరిచారు.మూడోవ రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను ఈ రోజు టెక్నికల్ ఇన్స్పెక్షన్ మరియు బ్రేక్ టెస్ట్ ప్రక్రియలతో సాగింది. వాహనాలు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్నదాన్ని కఠినంగా పరిశీలించారు డైనమిక్ ఈవెంట్స్లో యాక్సిలరేషన్, స్లైడ్ పుల్, మాన్యువరబిలిటీ మరియు స్పెషాలిటీ ఈవెంట్స్ ప్రధానంగా సాగాయి.. ఈ రోజు సాయంత్రం సమయానికి 42 వాహనాలు టెక్నికల్ ఇన్స్పెక్షన్ను విజయవంతంగా పూర్తి చేయగా, 35 వాహనాలు బ్రేక్ టెస్ట్లో ఉత్తీర్ణులై డైనమిక్ రౌండ్స్కు అర్హత సాధించాయి. ఈ పోటీల్లో భద్రతా పరీక్షలు పోటీ నాణ్యతను మరియు విశ్వసనీయతను నిర్ధారించే కీలక పరీక్షలన్నీ నిర్వహించటం జరిగింది. రేపటి ఫైనల్ రేసింగ్ కోసం బగ్గీలు అన్ని సిద్ధమైనాయి.బాజా సే ఇండియా 2026 సహ-కన్వీనర్ శ్రీమతి లలితా పాత్ర వారు మాట్లాడుతూ, ఈ టెక్నికల్ డైనమిక్ ఈవెంట్స్ ద్వారా బగ్గీల ఫిట్నెస్ సమర్థం విద్యార్థుల సాంకేతియా నూతన ఆవిష్కణలకు ఆలోచనలకు ప్రతిభకు నిదర్శనంగా ఈ పోటీలు నిర్వహించాబడుతున్నాయని చెప్పారు. రేపు ఆదివారం చివరి ఎండ్యూరెన్స్ రేస్ ఎ జ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ప్రారంభమవుతుంది. తదనంతరం విజేతలు బహుమతి ప్రదానం జరుగుతుంది క్లా"స్రూమ్ వెలుపల విద్య అనుభవాధారిత అభ్యాస విధానం" అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చలో నామ్టెక్ డైరెక్టర్ డా. కె. సి. వోరా మోడరేటర్గా వ్యవహరించారు. ఈ చర్చలో ఐఐటీ హైదరాబాద్ అకాడెమిక్ డీన్ ప్రొఫెసర్ అశోక్ కుమార్ పాండే, ఐఐటీ తిరుపతి ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ వి. ఆర్. గణేశన్, ఖాట్మండు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గోకర్ణ పౌడెల్, ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్మెంట్ కౌన్సిల్ ప్రతినిధి గరిమా ఝాంబ్, మ్యాథ్వర్క్స్ మేనేజర్ డా. వీర్ అలక్షేంద్ర, గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు పర్శురామ్ పాక, సే ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ నాయర్ మరియు ంయా మోటార్ కంపెనీ ప్రోగ్రామ్ మేనేజర్ పద్మేష్ సేవ్డా పాల్గొన్నారు. అకాడమియా మరియు పరిశ్రమ మధ్య గ్యాప్ను తగ్గిస్తూ, విద్యార్థులకు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను అందించే అనుభవాధారిత వేదికల ప్రాముఖ్యతపై చర్చించారు.ఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యంబాజా సే ఇండియా పోటీలు సజావుగా సాగేందుకు బివి రాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం మరియు మేనేజర్, శ్రీ బి బాపిరాజు గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీ టిఎల్ఎన్ సురేష్ గారు వారు నిరంతరం కృషి చేస్తున్నారు.

# రవీంద్రభారతిలో ఘనంగా 'భావ రస నాట్యోత్సవం - సీజన్ 2'







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28 : 'మదాలస , స్పేస్ ఫర్ డివైన్ ఆర్ట్' ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా 'భావ రస నాట్యోత్సవం - సీజన్ 2' శనివారం సాయంత్రం రవీంద్ర భారతి వేదికగా అంగరంగ వైభవంగా జరిగింది. సీజన్ 1 సాధించిన అద్భుతమైన విజయంతో, రెట్టింపు ఉత్సాహంతో నిర్వహించిన సీజన్ 2 కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీఫ్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే రవి పాడి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి , వీర్నాల ఫౌండేషన్ చైర్మన్ వీర్నాల బాలాజీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ శాస్త్రీయ కళా వైభవానికి అద్దం పట్టేలా భావ రస నాట్యోత్సవం - సీజన్ 2 ఉందని తెలిపారు. సభకు ముందు కళారత్న సౌజన్య శ్రీనివాస్ 'శ్రీ విఘ్నరాజం భజే' అనే గణపతి స్తుతితో ప్రారంభమై, 'మధురాష్టకం'తో ముగిసింది.ప్రమోద్ రెడ్డి అభినేత్రి ఎన్‌సెంబుల్ మీనాక్షి పంచరత్నం 'రామామృతం' అంశాలతో అలరించారు. ఎం. సురేంద్రనాథ్, డా. బిజినా సురేంద్ర నాథ్ కూచిపూడి నృత్యలతో పాటు ఎస్ఎన్ఏ యువ పురస్కార్ గ్రహీత సురేంద్ర నాథ్ బృందం 'శివనర్తనం' 'తరంగం' తో ప్రేక్షకులను పరవశింపజేశారు. ప్రముఖ వ్యాఖ్యాత సాంస్కృతిక ప్రదర్శనకారుడు వాచస్పతి అంబడిపూడి మురళీకృష్ణ తన వాగ్ధాటితో సభను రక్తికట్టించారు.కార్యక్రమ నిర్వహణలో తోడ్పాటునందించిన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, వీర్నాల ఫౌండేషన్ కు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా 'మహా హోలీ' సంబరాలు

## మైండ్‌స్పేస్ సోషల్‌లో భారీ వేడుక




హైదరాబాద్,మేజర్ న్యూస్: నగరవాసులకు సరికొత్త పండుగ అనుభూతిని అందించేందుకు 'మహా హోలీ' సిద్ధమైంది. దేశవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన ఈ పండుగ వేడుకలు, మొట్టమొదటిసారిగా హైదరాబాద్‌లోని మైండ్‌స్పేస్ సోషల్‌లో రేపు, అనగా మార్చి 1, ఆదివారం ఘనంగా జరగనున్నాయి. సంగీతం, రంగులు మరియు వినోదంతో కూడిన ఈ వేడుక నగరాన్ని ఒక సరికొత్త లోకంలోకి తీసుకెళ్లనుంది. షోర్ బజార్ లైవ్: ఈ ఈవెంట్‌లో ప్రధాన ఆకర్షణగా 'షోర్ బజార్' బృందం ఇచ్చే లైవ్ కాన్సెర్ట్ నిలవనుంది. సుమారు ఏడు గంటల పాటు సాగే ఈ వేడుకలో బాలీవుడ్ బీట్స్, హై-ఎనర్జీ డీజే సెట్స్‌తో హోలీ సంబరాలు మిన్నంటనున్నాయి. సురక్షితమైన రంగులు: పర్యావరణానికి మేలు చేసే మరియు చర్మానికి సురక్షితమైన ఆర్గానిక్ రంగులను మాత్రమే ఇక్కడ ఉపయోగిస్తారు. ప్రత్యేక ఆకర్షణలు: భారీ ఓపెన్-ఎయిర్ సెలబ్రేషన్స్, అద్భుతమైన విజువల్స్, మరియు 'సోషల్' (రాజ×ూూ) బ్రాండ్ వారి ప్రత్యేకమైన ఆహార మరియు పానీయాల స్టాల్స్ ఇక్కడ కొలువుదీరనున్నాయి. కార్యక్రమ వివరాలు: ఈవెంట్: మహా హోలీ -- హైదరాబాద్ ఎడిషన్. తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం). సమయం: ఉదయం 11:00 గంటల నుండి. వేదిక: మైండ్‌స్పేస్ సోషల్, హైదరాబాద్. టిక్కెట్లు: బుక్ మై షో, హైఏప్ యాప్స్‌లో లభ్యం. సాంప్రదాయ హోలీని ఆధునిక వినోదంతో మిళితం చేస్తూ యువత మరియు సంగీత ప్రియుల కోసం ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

# అరుదైన కంటి వ్యాధులపై అప్రమత్తత అవసరం

● రోగ నిర్ధారణ, జన్యు సేవలు బలోపేతం చేయాలి ● 'ప్రపంచ అరుదైన వ్యాధుల దినోత్సవంలో వక్తలు ఉద్ఘాటన



హైదరాబాద్, ఫిబ్రవరి 28, 2026: అరుదైన వ్యాధులపై అవగాహన పెంచడం, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా 'వరల్డ్ రేర్ డిసీజ్ డే 2026'ను పురస్కరించుకొని ఇండియన్ ఆర్గనైజేషన్ ఫర్ రేర్ డిసీజెస్ (ఐఓఆర్డీ), ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బంజరా హిల్స్ లో ఉన్న రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్లో 'ప్రపంచ అరుదైన వ్యాధుల దినోత్సవం' ఘనంగా నిర్వహించారు. 'రైజ్ ది అవేర్‌నెస్' పేరుతో నిర్వహించిన ఈ సదస్సులో పలువురు వక్తలు మాట్లాడారు. అరుదైన కంటి వ్యాధుల నిర్ధారణలో ఉన్న లోపాలను, జన్యు సంరక్షణ సేవలను మెరుగుపరచాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఐఓఆర్డీ వార్షిక నివేదిక 2025 విడుదల చేశారు. సినీ దర్శకుడు మురళీధర్ ఇంద్రగంటి రూపొందించిన 'ఐ యామ్ నాట్ అలోన్' లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. భారతదేశంలో అరుదైన కంటి వ్యాధుల నిర్ధారణ, జన్యు సేవలు, సమగ్ర సంరక్షణలో ఉన్న లోపాలను చర్చించారు. ఈ సందర్భంగా ఐఓఆర్డీ అధ్యక్షులు, సీఈఓ ప్రొఫెసర్ రామయ్య ముత్యాల మాట్లాడుతూ రోగ నిర్ధారణ, జన్యు సేవలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారతదేశంలో అరుదైన వ్యాధులు ప్రజారోగ్య సవాలుగా మారిందన్నారు. భారతదేశం అధిక జనాభాను కలిగి ఉండటం వల్ల ఇక్కడ అరుదైన వ్యాధులతో బాధపడే వారి సంఖ్య కూడా అధికమేనన్నారు. ఇది వ్యాధి తీవ్రత కంటే మన దేశ జనాభా పరిమాణాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. అరుదైన కంటి వ్యాధులను ముందుగా గుర్తించడం, బాధితులకు మెరుగైన జన్యు సలహాలు అందించడం ముఖ్యమన్నారు. 2008లో యూరోర్డిస్ ప్రారంభించిన అరుదైన వ్యాధుల దినోత్సవం ప్రస్తుతం 190 పైగా దేశాల్లో నిర్వహిస్తున్నారని చెప్పారు. అరుదైన వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమన్నారు. గత దశాబ్ద కాలంగా ఐఓఆర్డి అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టిందన్నారు. అయితే, ఇప్పటివరకు జరిగిన ఇలాంటి కార్యక్రమాలు అరుదైన వ్యాధులను కేవలం సాధారణ కోణంలోనే చూశాయని అభిప్రాయపడ్డారు. అన్ని వ్యాధులు ఒకేలా ఉండవన్నారు. రోగుల అవసరాలు, చికిత్స, ఫలితాలు వేర్వేరుగా ఉంటాయన్నారు. అందుకే, ఈ ఏడాది అరుదైన వ్యాధుల దినోత్సవాన్ని ఒక నిర్దిష్ట థీమ్‌తో నిర్వహించాలని నిర్ణయించామన్నారు.భారతదేశంలో ఐసీఎంఆర్ జాబితా ప్రకారం.. సుమారు 450 అరుదైన వ్యాధులను గుర్తించారన్నారు. అంతర్జాతీయంగా సుమారు 7,000 అరుదైన వ్యాధులు ఉన్నట్లు అంచనా అన్నారు. ఈ అరుదైన వ్యాధులలో అత్యధికం దృష్టి లోపంతో ముడిపడి ఉన్నాయని చెప్పారు.

## నవ్వుల నందం బ్రహ్మానందంతో
# సీనియర్ ఐఏఎస్ అధికారి భేటీ

● సినీ ప్రపంచంలో నవ్వులు పూయించే మీలాంటివారు ఆదర్శం
● హాస్య నటుడు బ్రహ్మానందంను ప్రశంసించిన పరికిపండ్ల నరహరి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రముఖ హాస్య నటడు బ్రహ్మానందం ను మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి ప్రశంసించారు. హైదరాబాదులో బ్రహ్మానందం స్వగృహంలో బ్రహ్మానందంతో ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి భేటీ అయ్యారు. సినీ ప్రపంచంలో నవ్వుల రాజుగా పేరు సంపాదించుకున్న బ్రహ్మానందం వందలాది సినిమాలలో నటించి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సినీ జగత్తులో హాస్యనటునిగా బ్రహ్మానందం కోట్లాదిమంది అభిమానాన్ని సురగున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కలయిక ఫౌండేషన్ అధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు చేరాల నారాయణ పాల్గొన్నారు.

# మాదాపూర్ పోలీస్ సిబ్బందికి ఏఐఎన్‌యు హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కి ఏ ఐ ఎన్ యు (ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ) హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించారు. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డా. నవీన్ రెడ్డి ,వారి వైద్య బృందం ఈ మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు.ఈ శిబిరంలో పోలీస్ సిబ్బందికి రక్తపరీక్షలు, మూత్ర పరీక్షలు, షుగర్ పరీక్ష, రక్తపోటు పరీక్ష కిడ్నీ ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి ముఖ్యమైన క్రియాటినిన్ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితి ని పరిశీలించి తగిన సూచనలు చేశారు.అదనంగా, ఆరోగ్య సంరక్షణ మరియు వ్యాధుల నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. కిడ్నీ ఆరోగ్యానికి సంబంధించిన క్రియాటినిన్ సీరమ్ స్థాయిల ప్రాముఖ్యతను డా. నవీన్ రెడ్డి గారు వివరించారు. తగినంత నీరు తరచుగా తాగడం, ఉప్పు వినియోగాన్ని తగ్గించడం, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అదేవిధంగా నియమితంగా వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, సరైన జీవనశైలి పాటించడం ద్వారా కిడ్నీ వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.ఈ ఆరోగ్య శిబిరం పోలీస్ సిబ్బంది కి ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. ఇలాంటి కార్యక్రమాలు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ఎంతో తోడ్పడతాయని పోలీస్ అధికారులు తెలిపారు.

# శ్రీ ఆదిత్యలో ఆలరించిన సైన్స్ ఫెయిర్

## ఆకట్టుకున్న వివిధ రకాల నమూనాలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసర్ సి.వి రామన్ పుట్టిన రోజును పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వనస్థలిపురం లోని వనస్థలి హిల్స్ కాలనీలోని శ్రీ ఆదిత్య ఐ.ఐ.టి కన్సెప్ట్ స్కూల్‌లో బ్రెయినీ కార్నివాల్ పేరుతో జరిగిన సైన్స్ ఫెయిర్ విధ్యార్థులను, తల్లిదండ్రులను ఎంతగానో ఆలరించింది. ఐ.ఐ.సి.టి సీనియర్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ డాక్టర్ దేవేంద్రకుమార్ మహా పాత్ర ముఖ్య అతిథిగా హాజరు కాగా, కాలనీ సెక్రటరీ కంచి కృష్ణ మోహన్ తదితరులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విధ్యార్థులు ప్రదర్శించిన డిజాస్టర్ మేనే జ్‌మెంట్, రెయిన్ కిటెక్టర్, హైడ్రా ఎలక్ట్రిసిటి, ఆటోమాటిక్ విర్కింట్ స్ట్రీట్ లైట్స్, పిజ్ ఎలక్ట్రిక్ ఎఫెక్ట్, ఆల్కాహాల్ డిటెక్షన్, ఎయిర్ బ్లాస్ట్ డిజాస్టర్, రోబో తదితర నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ డాక్టర్ కె.యస్.వి సుధాకర్, ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# భాష్యంలో ఘనంగా స్పెక్ట్రమ్ - 2026-ఎడ్యూ ఎక్స్ పో

## ఆకట్టుకున్న విద్యార్థులు రూపొందించిన నమూనాలు

## ఎక్స్ పో కు హాజరైన ఎస్.ఐ నాగరాజు, భాష్యం జడ్.ఈ.ఓ అంకమరావు, ప్రిన్సిపాల్ సుజాత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భాష్యం పాఠశాలలో స్పెక్ట్రమ్ -2026- ఎడ్యూ ఎక్స్ పో కార్యక్రమం జరిగింది. ఈ ఎక్స్ పో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వనస్థలిపురం ఎస్.ఐ నాగరాజు, భాష్యం జడ్.ఈ.ఓ అంకమరావు, ప్రిన్సిపాల్ సుజాతలు హాజరై ఎక్స్ పో ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన బ్రెయిన్ ఇల్యూషన్, రోబోటిక్ ఫిష్, న్యూరా లింక్, గ్రీన్ హౌజ్ ఎఫెక్ట్, వినియోగదారుల హక్కులు, మాక్ అసెంబ్లీ, ఫస్ట్ ఎయిడ్, సైన్స్ వరల్డ్, బ్లైండ్ స్టిక్ సెంటర్, సంప్రదాయ వంట విధానాలు, ఆధునిక వంట విధానాలు తదితర నమూనాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధనాత్మకత దృక్పదం, నాయకత్వ లక్షణాలు, సమాజంపై అవగాహన పెంపొందించుటే ఎడ్యూ ఎక్స్ పో ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పుస్తకాలలో నేర్చుకున్న సూత్రాలను ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించడం ప్రాయోగిక జ్ఞానం పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఎడ్యూ ఎక్స్ పోలో పాల్గొని అద్భుతమైన ప్రాజెక్టులు రూపొందించిన ప్రతి విద్యార్థికి ఈ సందర్భంగా జడ్‌ఈఒ అంకమరావు, పాఠశాల ప్రిన్సిపాల సుజాత, లిటిల్ ఛాంప్స్ ప్రిన్సిపాల్ హేమలు అభినందనలు తెలిపారు. విద్యార్థుల ప్రతిభ, కృషి, సృజనాత్మకత మా పాఠశాలకు గర్వ కారణమని, విద్యార్థుల భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి భాష్యం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు.



# సన్మానం



నటరాజ గాన కళా వేదిక ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి త్యాగరాయ గానసభ లో జరిగింది.వ్యవస్థాపకులు కొప్పరపు వెంకట్రావును గాయనీ గాయకులు అతిథులు ఆత్మీయంగా సత్కరించారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# తెలంగాణలో అపోలో ఫార్మసీ వెయ్యి స్టోర్ల మైలురాయి

● హైదరాబాద్‌లో ఈ స్టోర్‌ను ప్రారంభించిన ఉపాసన కామినేని కొణిదెల ● తెలంగాణలో 33 జిల్లాల్లో 1000 స్టోర్లు ● 50,000 పైగా నాణ్యమైన మందులు, ఇతర వెల్నెస్ ఉత్పత్తులు ● ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లు ● 10,000 మందికి పైగా ఉద్యోగులు ● 25 లక్షల మంది 24/7 వినియోగదారులు

● రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లకు ప్రణాళికలు




హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతదేశంలో అతిపెద్ద ఫార్మసీ నెట్‌వర్క్ 'అపోలో ఫార్మసీ' తెలంగాణాలో తన 1,000వ స్టోర్ మైలురాయిని చేరుకుంది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను అపోలో హాస్పిటల్స్ సీఎస్ఆర్ వైస్ చైర్‌పర్సన్ ఉపాసన కామినేని కొణిదెల ప్రారంభించారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో అపోలో ఫార్మసీ తన కార్యకలాపాలను విస్తరించింది. రిటైల్, డిజిటల్, సప్లై చైన్ విభాగాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 10,000 మందికి పైగా ఉపాధి కల్పిస్తోంది. ఈ నెట్‌వర్క్ ద్వారా 50,000 పైగా నాణ్యమైన మందులు, ఇతర వెల్నెస్ ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయి. ఇరవై ఐదు లక్షల మంది 24/7 వినియోగదారులు ఉన్నారు. ప్రాంతీయ నెట్‌వర్క్, సమగ్ర సరఫరా వ్యవస్థతో అపోలో ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లు అందిస్తోంది. రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఉపాసన కామినేని కొణిదెల మాట్లాడుతూ నాణ్యమైన ఆరోగ్య సేవలు మాత్రమే కాకుండా మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడంలో కూడా ముందున్నామన్నారు. మహిళలకు స్థిరమైన కెరీర్, నాయకత్వ అవకాశాలు, ఆర్థిక స్వాతంత్ర్యం అందించే పని వాతావరణానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఇది తమ కుటుంబాలను, సమాజాన్ని అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. అత్యధిక స్టోర్లు 24 గంటల పాటు పని చేస్తాయన్నారు. అన్ని జిల్లాల్లోనూ మందుల హోమ్ డెలివరీ సదుపాయం కలదన్నారు. పట్టణ ప్రాంతాలతో పాటు సెమీ-అర్బన్ ప్రాంతాల్లో కూడా అత్యవసర వైద్య సేవలను మెరుగుపరచడమే లక్ష్యంగా విస్తరణ చేపట్టామన్నారు. ప్రాంతీయ నెట్‌వర్క్, సమగ్ర సరఫరా వ్యవస్థతో అపోలో ప్రతిరోజూ 1.65 లక్షలకు పైగా మందుల ఆర్డర్లను అందిస్తోందని చెప్పారు. రాబోయే మూడేళ్లలో తెలంగాణలో మరో 200 పైగా కొత్త ఫార్మసీ స్టోర్లను ప్రారంభించనున్నామని తెలిపారు. ఈ విజయం నాణ్యమైన ఆరోగ్య సేవలను అందరికీ చేరువ చేయాలన్న మా నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందన్నారు. కుటుంబాలు, కమ్యూనిటీలు తమ సొంతంగా భావించే ఒక నమ్మకమైన ఫార్మసీ వ్యవస్థను నిర్మించడమే మా లక్ష్యమన్నారు. అపోలో ఓమ్నీ ఛానల్ ప్లాట్‌ఫారమ్ 'అపోలో 24/7' ద్వారా ప్రజలు తమ ఇంటి వద్దే సమగ్ర వైద్య సేవలను పొందవచ్చున్నారు. ఇందులో అపోలో వైద్యులతో టెలీ-కన్సల్టేషన్లు (వీడియో కాల్ ద్వారా సలహాలు), డయాగ్నస్టిక్ సేవలు, ప్రత్యేక ఇన్సూరెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. **అపోలో హెల్త్ కో గురించి...** అపోలో హెల్త్ కో దేశంలో అతిపెద్ద ఫార్మసీ రిటైల్ నెట్‌వర్క్ అపోలో ఫార్మసీని నిర్వహిస్తోంది. ఇది 19,000 పైగా పిన్‌కోడ్‌లలో 7,100 పైగా స్టోర్లను కలిగి ఉంది. భారతదేశంలో అతిపెద్ద డిజిటల్ హెల్త్‌కేర్ ప్లాట్‌ఫారమ్ 'అపోలో 247'ను కూడా ఇది నడుపుతోంది. తన ఓమ్నీ-ఛానల్ ద్వారా 4.6 కోట్ల మంది నమోదిత వినియోగదారులకు ప్రతిరోజూ సుమారు ఒక లక్ష మందులను హోమ్ డెలివరీ, నెలకు 4.5 లక్షల డాక్టర్ కన్సల్టేషన్ బుకింగ్‌లను, నెలకు 80 వేల డయాగ్నస్టిక్ బుకింగ్‌లు చేస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారులకు అందించే సేవలకే పరిమితం కాకుండా అపోలో హెల్త్ కో ఫార్మాస్యూటికల్ పంపిణీ రంగంలో కూడా చురుగ్గా వ్యవహరిస్తోంది. భారీ స్థాయిలో మందులు, ఎఫ్ఎంసీజీ, వెల్నెస్ ఉత్పత్తుల సేకరణ, పంపిణీని ఇది నిర్వహిస్తుంది. అత్యాధునిక సాంకేతికత, ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత సాధనాలు, అపోలోకు ఉన్న విశ్వసనీయమైన వైద్య నైపుణ్యంతో అపోలో హెల్త్ కో భారతదేశంలో సమగ్ర ఆరోగ్య సంరక్షణ భవిష్యత్తును తీర్చిదిద్దుతోంది.

# ఆర్టీసీ కాలనీలో చెత్త డంపింగ్ ఎత్తి వేయాలి: బీఆర్ఎస్ నేత అమీనుద్దీన్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో చెత్తడంపింగ్ ను వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ కోరారు. శని వారం ఆయన, కాలనీవాసులతో తరలి వెళ్ళి, మౌలాలి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గోపాల్ రావు కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం అమీనుద్దీన్ మాట్లాడుతూ కాలనీలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం సమీపంలో అక్ర మంగా చెత్త డంపింగ్ చేయడం ద్వారా భరించలేని విధంగా దుర్గంధం వెదజల్లుతుండటంతో స్థానికులు ఇళ్ళలో ఉండ లేక పోతున్నారని తెలిపారు. అంతేగాకుండా సమీప ఇళ్లల్లోకి చెత్త చెదారం చేరడం, దోమలు విజృంభించడంతో చిన్న పిల్లలకు ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. అంతేగాకుండా నల్ల పోచమ్మ ఆలయంలోకి కూడా చెత్త చెదారం చేరి ఆలయ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతుం డటంతో భక్తులు అసౌకర్యానికి గురవుతున్నా రని, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అమీనుద్దీన్ కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిసి గోపాల్ రావు మాట్లాడుతూ పారిశుద్ధ్య విభాగం అధికారులు వెంటనే ఆర్టీసీ కాలనీకి వెళ్ళి సమస్యను పరిశీలించి, దీనిపై తనకు సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అధికారులు అక్కడి కి చేరుకుని అక్రమంగా డంపింగ్ చేస్తున్న వారిని, వారం రోజు ల్లో అక్కడి నుండి తీసేయాలని లేదంటే చట్టపరమైన చర్య లు తీసుకుంటామని డీసీ హెచ్చరించారు. ఈ సమస్య పరి ష్కారానికి కృషి చేసిన బీఆర్ఎస్ నాయకుడు అమీనుద్దీన్ కు ఆర్టీసీ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్టీసీకాలనీ ప్రధాన కార్యదర్శి వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 'శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవం'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరానెహ్రూనగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహోత్సవం ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 25వ తేదీన ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహో త్సవాలు మార్చి ఒకటి తేదీ వరకు ఘనంగా జరగనున్నా యి. శనివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హజరై, ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలో ఆయన పాల్గొని, తీర్థప్రసాదాలు, అమ్మవారి ఆశీస్సులు అందుకు న్నారు. ప్రత్యేక పూజకు హజరైన ఆయనను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల, శాలు వాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ముత్యాలు, మురళి, కృష్ణ, మాదాసు ఇస్తారీ, రామకృష్ణ, అమర్నాథ్, రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు జీ ఎన్ వీ సతీష్ కుమార్, మాజీ కౌన్సిలర్లు వెంకటేష్, ఎస్ ఆర్ ప్రసాద్, నాయకులు మిరియాల రాంచందర్, ఆశ, బాలరాజు యాదవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఆకట్టుకున్న 'కళాభిషేకం'




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్, 28 : జై జవాన్ జై కిసాన్ జై కళాకార్ సంస్థ ఆధ్వర్యంలో 'కళాభిషేకం' సాంస్కృతిక మహోత్సవం అత్యంత వైభవంగా రవీంద్ర భారతిలో నిర్వహింహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళాకారులకు నైపుణ్యాన్ని పెంపొందించడానికి జై జవాన్ జై కిసాన్ జై కళాకార్ సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జై జవాన్, జై కిసాన్, జై కళాకార్' అధ్యక్షుడు లయన్ కె.వి. రమణారావు మాట్లాడుతూ.. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతూ, కళాకారులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే తమ సంస్థ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ నటి జ్యోతి రెడ్డి , గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ నేషనల్ ఛైర్మన్ డా. లయన్ బాబు , నేషనల్ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ ఎస్. నరేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కూచిపూడి, సంగీత రంగాల్లో విశేష కృషి చేస్తున్న డా. పి. ఝాన్సీ రామ్, ఎన్. సుధాకర్ రెడ్డి, రష్మిత కల్మడి, ఎన్. అనిత కృష్ణమ్ రాజు, అంజనా అద్దంకి ప్రముఖ గురువులను ఘనంగా సత్కరించారు. ఎన్. ఛాయా చంద్రిక , వై. మీనాక్షి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

## కెపిహెచ్‌బీలో భాష్యం పాఠశాలలో విద్యా-వైజ్ఞానిక ప్రదర్శన




కూకట్ పల్లి మేజర్ న్యూస్, కెపిహెచ్‌బీలోని భాష్యం పాఠశాలలో నిర్వహించిన విద్యా--వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు రూపొందించిన హోలోగ్రామ్, చంద్రయాన్ నమూనా, హైడ్రో ఎలక్ట్రిసిటీ ప్రాజెక్ట్, శాటిలైట్ లాంచింగ్ నమూనా, డి.ఎన్.ఏ మోడల్ వంటి శాస్త్రీయ ప్రదర్శనలు సందర్శకులను విశేషంగా ఆకర్షించాయి. సాంప్రదాయ సాంస్కృతిక విలువలను ప్రతిబింబిస్తూ బుర్రకథ, తోలుబొమ్మలాట, శ్రీకృష్ణ అవతారం వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్వి సుబ్బారావు ప్రదర్శనను వీక్షించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథం పెంపొందాలని సూచించారు. కార్యక్రమంలో సీఈఓ చైతన్య , జీఈఓ శిరీష , ప్రిన్సిపాల్ శ్రీదేవి , ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.


## బాలానగర్ పోలీస్ సిబ్బందికి బీమా, పొదుపు మార్గాలపై అవగాహన సదస్సు




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: నిరంతరం విధుల్లో ఉంటూ ప్రజల రక్షణ కోసం పాటుపడే పోలీసుల సామాజిక భద్రతే ధ్యేయంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో పోలీస్ సిబ్బందికి పర్సనల్ లైఫ్, యాక్సిడెంటల్, మెడికల్ ఇన్సూరెన్స్‌తో పాటు పొదుపు మార్గాలపై ఆర్థిక సలహాదారు రమేష్ బోయ్య సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రమేష్ బోయ్య, వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలో జీవిత బీమా పోషించే కీలక పాత్రను వివరించారు. కుటుంబ బాధ్యతలు, ఆదాయం, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సరైన ఇన్సూరెన్స్ ప్లాన్‌ను ఎలా ఎంచుకోవాలో సిబ్బందికి వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజ్ లభించే టర్మ్ ప్లాన్ల గురించి, క్లెయిమ్ ప్రక్రియలు, పన్ను ప్రయోజనాల గురించి ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎదురయ్యే ప్రమాదాలు లేదా అనారోగ్య సమస్యల సమయంలో బీమా పాలసీలు కుటుంబానికి కొండంత అండగా నిలుస్తాయని సీఐ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, కానిస్టేబుళ్లు, ఇతర పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు.

# నియో పోలీస్‌లో జలమండలికి 3.95 ఎకరాల భూమి కేటాయించిన ప్రభుత్వం

- అక్కడినుంచి గ్రావిటీని ద్వారా మెహదీపట్నం,షేక్ పేట ప్రాంతాల్లో నీటిసరఫరా.
- పంపింగ్ చార్జీలు లేకుండా బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల తరలింపు




హైదరాబాద్ మెజార్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ నగరంలో, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాల్లో వేగవంతమైన జనాభా వృద్ధి జరుగుతున్న నేపథ్యంలో తాగునీటి అవసరం రోజురోజుకు విపరీతంగా పెరుగుతోంది.భవిష్యత్ అవసరాలను దృష్ట్యా ప్రభుత్వం గోదావరి తాగునీటి సరఫరా ప్రాజెక్ట్ -- ఫేజ్-×× �ḍ ×××.. మూసీ నది పునరుజ్జీవానికి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను గోదావరి జలాలతో నింపడానికి అదనంగా 300 ఎంజీడీ నీటిని తరలించడానికి ఈ ప్రాజెక్టు ని చేపట్టింది. అదేవిధంగా, నియో పోలీస్ ప్రాంతం, పరిసర ప్రాంతాల్లో అధిక స్థాయి వెర్టికల్ అర్బనైజేషన్ వృద్ధి కారణంగా తాగునీటి అవసరం మరింతగా పెరిగింది.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆదేశాలతో కొకాపేట్ నియోపోలిస్ లేఅవుట్‌లో సంప్, పంప్ హౌస్, సెక్షన్ ఆఫీస్, జీఎల్ ఎస్ ఆర్ ఌ ఎస్ టి పి నిర్మాణం" పనులకు చేపట్టగా, ప్రస్తుతం ఈ పనులు స్థలంలో ప్రారంభమై కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో, కొకాపేట్ ప్రాంతంలో జలమండలికి కు ఇప్పటికే ఉన్న భూమిని పూర్తిగా వినియోగించినప్పటికీ, అదనపు భూమి అవసరం ఏర్పడింది. దీంతో ఖానాపూర్‌లో జలమండలికి ఉన్న 8.75 ఎకరాల భూమి ప్రతిపాదిత 22.5 ఎంఎల్ మాస్టర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, 2 ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్లు (జుూా=ం), క్లోరినేషన్ గది మరియు నిర్వహణ యూనిట్ నిర్మాణాలకు మాత్రమే సరిపోతుంది.దానికి అదనంగా, ఖానాపూర్ జలమండలికి ఆవరణను ఆనుకుని ఉన్న హెచ్ఎండిఏ గుర్తించిన భూములు --- ాాు కోసం 1.18 ఎకరాలు, హెచ్ఎండిఏ సైట్ ఆఫీస్ కోసం 0.77 ఎకరాలు మరియు ఆశ్రమం కు చెందిన 2.00 ఎకరాలు (మొత్తం 3.95 ఎకరాలు) జలమండలికి ప్రభుత్వాన్ని కేటాయించవలసిందిగా జలమండలి అభ్యర్థించింది. సుమారు ం592.00 మీటర్ల ఎత్తు స్థాయిలో ఉన్న భూభాగం టోపోగ్రాఫికల్ కంటూర్ ప్రకారం మొత్తం సర్వీస్ ప్రాంతానికి గ్రావిటీ విధానంలో(పంపింగ్ అవసరం లేకుండా) తాగునీటి సరఫరా చేయడానికి అనుకూలంగా ఉంది.కొకాపేట్--నియోపోలిస్ ప్రాంతంలో పెరుగుతున్న తాగునీటి అవసరాలను తీర్చేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఖానాపూర్ క్యాంపస్ వద్ద పై పేర్కొన్న 3.95 ఎకరాల భూమిని జలమండలికి కేటాయిస్తూ ప్రభుత్వం ఈ రోజు ఉత్వర్వులు జారీ చేసింది.ఇక్కడ రిజర్వాయర్ ద్వారా నియో పోలీస్, కోకాపేట పరిసర ప్రాంతాలకే కాకుండా, నగరంలోని బోజగుట్ట రిజర్వాయర్ కు గ్రావిటీతో సరఫరా చేయడమే కాకుండా.. ఓల్డ్ సిటీ,షేక్ పేట, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతవాసులకు గ్రావిటీ తో మంచినీటి సరఫరా చేసే వెసులుబాటు ఉంటుంది. దానిద్వారా కరెంట్ చార్జీలు అదా అవుతాయి.

# కూర చిదంబరం రచించిన పుస్తకాలు ఆవిష్కరణ



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28 : ప్రముఖ రచయిత కూర చిదంబరం రచించిన సమీక్షా సౌరభాలు", "సమీక్షా సుమమాలిక" గ్రంథాల ఆవిష్కరణ సభ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సౌమిత్రి పబ్లికేషన్స్, విశాఖ సంస్కృతి మాసపత్రిక, మానస ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఐ.ఏ.ఎస్. అధికారి, ప్రభుత్వ మాజీ సలహాదారులు డా. కెవి రమణాచారి పాల్గొని పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రంథ రచయిత కూర చిదంబరం లోతైన అధ్యయనం చేసి రచించిన పుస్తకాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని పుస్తకాలు రాయాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీ కూర శంకరయ్య, లలితమ్మ స్మారక కథా పురస్కారాలను శ్రీరామా చంద్రమౌళి ("నిర్వాణం" కథలు)ప్రథమ బహుమతి, లలితా వర్మ (ఆణిముత్యాలు కథలు) ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేశారు. నేటి నిజం దినపత్రిక సంపాదకులు బైసా దేవదాసు అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, కేఫ్ నిలోఫర్ అధినేత అనుముల బాబురావు, సుప్రసిద్ధ సాహితీవేత్తలు విహారి, సుధామ, సింహ ప్రసాద్ , మానస సంస్థ అధ్యక్ష ,కార్యదర్శులు బండారుపల్లి రామచంద్రరావు, రఘుశ్రీ, శిరేల సన్యాసిరావు (విశాఖ సంస్కృతి) డా. లలితావాణి పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ మెయిన్ రోడ్డులో వెంటనే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి : ఆంజనేయులు సాగర్






గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ మెయిన్ రోడ్డుపై, కొండాపూర్--గచ్చిబౌలి ప్రధాన రహదారిపై పాదచారులు రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌ను అత్యవసర ప్రాధాన్యతపై నిర్మించాలంటూ అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆయన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు,ప్రతిరోజు సుమారు గ పది వేల అయిదు వేల సాఫ్ట్ వేర్ ఉద్యోగస్తులకు, రహదారి దాటడం కష్టసాధ్యంగా మారిందని, ప్రమాదాల అవకాశాలు అధికంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, బంజారా నగర్ ప్రాంతాల ప్రజలు ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతిరోజూ రహదారి దాటే సమయంలో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.ఇటీవల ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టే ప్రణాళికలు ఉన్న నేపథ్యంలో, ఆ పనులతో పాటు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా కలిపి చేపట్టాలని కోరారు. ఒకవేళ రోడ్డు విస్తరణ పనులు ఆలస్యమైతే, ప్రజల భద్రత దృష్ట్యా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని అత్యవసరంగా ముందుగా చేపట్టాలని ఆయన అధికారులను అభ్యర్థించారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ స్థల పరిశీలన నిర్వహించి, వీలైనంత త్వరగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి నరసింహ , సంతోష్ , స్వామి , బాలాపీర్ సాగర్ , రాజేందర్ రెడ్డి , రాజు , గురు స్వామి , వీరేష్ , విజయేందర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ది ప్రెస్టీజియస్ స్కూల్ సైన్స్ ఫెయిర్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రెస్టీజియస్ స్కూల్ తన క్యాంపస్‌లో ఆకట్టుకునే సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించారు. విద్యార్థుల వినూత్న, సృజనాత్మక ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు బిజినెస్ కౌన్సిల్‌లో మహిళా చైర్‌పర్సన్, తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ వ్యవస్థాపకురాలు బెల్లం మాధవి, రాష్ట్రపతి అవార్డు గ్రహిత సామాజిక కార్యకర్త, వ్యవస్థాపకురాలు, ది యంగేటర్స్ వాయిస్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మనోజ్ సవేరా ఖన్నా, ప్రొఫెషనల్ వాల్ మ్యూరల్ ఆర్టిస్ట్, యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కంటెంట్ క్రియేటర్ ఉదయ్ సోమ ల చేతుల మీదుగా ప్రారంభించారు. వారు విద్యార్థుల ప్రయత్నాలను అభినందించారు. శాస్త్రీయ ఆలోచన ఆవిష్కరణలను అభివృద్ధి చేయడానికి వారిని ప్రోత్సహించారు.ప్రదర్శన ముఖ్యాంశాలలో పనిచేసే రోబోటిక్ మోడల్, ట్రాఫిక్ సెన్సార్ సిగ్నల్ సిస్టమ్ ఉన్నాయి. ఇది సందర్శకుల నుండి ప్రత్యేక దృష్టిని ఆకర్షించింది. పునరుత్పాదక శక్తి, పర్యావరణ పరిరక్షణ ఆరోగ్య అవగాహనపై విద్యార్థులు కూడా ప్రాజెక్టులను ప్రదర్శించారు.పాఠశాల నిర్వహణ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అంకితభావం కృషి చేసిన విద్యార్థులను ఉపాధ్యాయులను జౌనస్ పానీ, మరి ఠాకూర్ సంధ్యా రాణి లు అభినందించారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత, ప్రదర్శన నైపుణ్యాలను ప్రశంసించారు. శాస్త్రీయ అభ్యాసాన్ని ప్రోత్సహించడంలో యువ ఆవిష్కర్తలను పెంపొందించడంలో పాఠశాల నిరంతర నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందనీ పేర్కొన్నారు.

# మల్లేపల్లి సివరేజ్ కష్టాలకు శాశ్వత పరిష్కారం

- క్షేత్రస్థాయిలో పర్యటించిన ఎండి అశోక్ రెడ్డి
- ఇప్పటికే కొత్త పైప్ లైన్ విస్తరణ సాగుతున్న పనులు.
- జలమండలి జేఎండీ, ఈడీలతో కలిసి పరిశీలన




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) :మెహిదీపట్నం పరిధిలోని పాత మల్లేపల్లి వార్డు, బయోటెక్ మెయిన్ రోడ్డులో తెలెత్తిన దీర్ఘకాలిక సీవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్య పరిష్కార పనుల భాగంగా చేపట్టిన సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి జేఎండీ మయాంక్ మిట్టల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీనియర్ కేఫ్ హోటల్ నుండి ఆర్కే పాన్ షాప్ వరకు చేపట్టిన పైప్‌లైన్ నిర్మాణ పనులను అధికారులు సమీక్షించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. స్థానికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, సీవరేజ్ ఓవర్‌ఫ్లో మరింత పెరగకుండా ఉండేందుకు, సీవర్ లైన్‌లో సజావుగా ప్రవాహం కొనసాగేందుకు మాన్‌హోల్ నుండి మాన్‌హోల్ వరకు తక్షణమే డీ-వాటరింగ్ పంపులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పైపులైన్ విస్తరణ పనులు పూర్తి అయిన వెంటనే రోడ్డు పునరుద్ధరణ పనులను చేపట్టాలని అన్నారు. అలాగే నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు.మాన్ హోల్ నిర్మాణంలో సరైన నాణ్యత పాటించాలని,మాన్ హోల్ లోపల వైపు సైతం ప్లాస్టరింగ్ తప్పనిసరిగా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజియన్ ఈడీ సామ్రాట్ అశోక్, ఆపరేషన్ డైరెక్టర్ వినోద్ భర్గవ, సీజీఎం ప్రభు, జీఎం, డీజీఎం తదితరులు పాల్గొన్నారు.